# సూర్య


జాతీయ తెలుగు దినపత్రిక

తెలుగు

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | శుక్రవారం 03 జనవరి, 2025 | సంపుటి : 03 / సంచిక : 337/ పేజీలు : 8 / వెల : రూ.5/-




దలాల్ స్ట్రీట్‌లో బుల్ రన్.. ? 6 లక్షల కోట్లు పెరిగిన మదుపర్ల సంపద



## రైతులకు గుడ్ న్యూస్..!!

**సంక్రాంతికే రైతు భరోసా.. రైతుభరోసా నగదును ఈ నెలలోనే ఇవ్వనున్నట్ల పేర్కొంది..**

- రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది..
- పంట పండించే ప్రతి రైతుకు రైతు భరోసా అందించాలి
- సబ్ కమిటీ రైతు భరోసా అమలు కోసం ప్రత్యేకంగా దరఖాస్తులు స్వీకరించింది
- రైతుల నుంచి జనవరి 5 నుంచి 7 వరకు దరఖాస్తులు స్వీకరించాలి
- జనవరి 14 నుంచి రైతు భరోసా అమలు చేయనున్నట్లు అధికార వర్గాలు వెల్లడి

తెలంగాణలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది.. రైతుభరోసా నగదును ఈ నెలలోనే ఇవ్వనున్నట్ల పేర్కొంది.. రైతు భరోసా అమలు పై కేబినెట్ సబ్ కమిటీ గురువారం భేటీ అయింది.. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని కేబినెట్ సబ్ కమిటీ చైర్మన్ భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు


తెలంగాణలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది.. రైతుభరోసా నగదును ఈ నెలలోనే ఇవ్వనున్నట్ల పేర్కొంది.. రైతు భరోసా అమలు పై కేబినెట్ సబ్ కమిటీ గురువారం భేటీ అయింది.. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని కేబినెట్ సబ్ కమిటీ చైర్మన్ భట్టి విక్రమార్క, మంత్రులు



2


## తల్లికి వందనం పథకానికి..

# గ్రీన్ సిగ్నల్..!!

**ఏపీ కేబినెట్ కీలక నిర్ణయాలు ఇవే..**

**ముగిసిన ఏపీ క్యాబినెట్ భేటీ.. పలు కీలక నిర్ణయాలకు ఆమోదం**

ఏపీ కేబినెట్ మీటింగ్ ముగిసింది. సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో 14 కీలక అంశాలకు మంత్రివర్గం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. పిఠాపురం ఏరియా దెవలెప్మెంట్ అథారిటీలో 19 నూతన పోస్టులకు అనుమతి మంజూరుకు కేబినెట్ భేటీలో ఆమోదముద్ర వేశారు. ఇతర కీలక నిర్ణయాలు తెలుసుకుందాం పదండి...



- రైతులకు కేంద్రం ఇస్తున్న రూ.10 వేలతో పాటు.. ఏపీ ప్రభుత్వం మరో రూ.10 వేలు ఇవ్వాలి
- మత్స్యకారులకు ఫిషింగ్ హాలిడే సమయంలో.. రూ.20 వేలు ఇవ్వాలి
- మరోవైపు అభివృద్ధే అజెండాగా జరిగిన ఏపీ కేబినెట్ మీటింగ్‌లో ప్రభుత్వం కీలక నిర్ణయాలు
- 14 అంశాలకు మంత్రి మండలి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది..
- అవసరమైన మార్పుల కోసం అర్బన్ చట్టాన్ని సవరించేందుకు కేబినెట్ ఆమోదించింది
- సీఆర్డీఏ 44వ సమావేశంలో నిర్ణయించిన 2,723 కోట్ల విలువచేసే 2 పనులకు ఆమోదం
- పిఠాపురం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీకి 18 పోస్టులు మంజూరు చేసింది
- 65వేల కోట్లతో రిలయన్స్‌కు చెందిన 500 కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్ల ఏర్పాటుకు పచ్చజెండా
- తిరుపతి ఈఎస్ఐ ఆస్పత్రి పడకలను 100కి పెంచాలని నిర్ణయించింది

ఏపీ కేబినెట్ సమావేశం ముగిసింది. ఈ భేటీలో మంత్రివర్గం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ సందర్భంగా విద్యార్థులకు గుడ్ న్యూస్ చెప్పింది కేబినెట్. వచ్చే అకడమిక్ ఇయర్ నుంచి అమ్మ ఒడి చెల్లింపుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అలానే.. రైతులకు కేంద్రం ఇస్తున్న రూ.10 వేలతో పాటు.. ఏపీ ప్రభుత్వం మరో రూ.10 వేలు ఇవ్వాలని నిర్ణయించింది. మత్స్యకారులకు ఫిషింగ్ హాలిడే సమయంలో.. రూ.20 వేలు ఇవ్వాలని ఏపీ కేబినెట్ నిర్ణయించిది. ఓవైపు హామీల అమలు.. మరోవైపు అభివృద్దే అజెండాగా జరిగిన ఏపీ కేబినెట్ మీటింగ్‌లో ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంది.



14 అంశాలకు మంత్రి మండలి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాజధాని మాస్టర్ ప్లాన్.. అవసరమైన మార్పుల కోసం అర్బన్ చట్టాన్ని సవరించేందుకు కేబినెట్ ఆమోదించింది. సీఆర్డీఏ 44వ సమావేశంలో నిర్ణయించిన 2,723 కోట్ల విలువచేసే 2 పనులకు ఆమోదం లభించింది. అలాగే పిఠాపురం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీకి 18 పోస్టులు మంజూరు చేసింది ప్రభుత్వం. ఇక TCSకు విశాఖ మిలీనియం టవర్స్‌లో 2.08లక్షల చదరపు అడుగుల స్థలాన్ని ప్రభుత్వం కేటాయించింది. కాకినాడలో ఎలక్ట్రోలైజర్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ ఏర్పాటుతో పాటు 592 ఎకరాల్లో రూ.12 వేల కోట్ల పెట్టుబడులకు అమోదం తెలిపింది. 119 మెగావాట్ల విండ్ పవర్, 130 మెగావాట్ల సోలార్, బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ ప్లాంట్ల ఏర్పాటుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. 65వేల కోట్లతో రిలయన్స్‌కు చెందిన 500 కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్ల ఏర్పాటుకు ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. తిరుపతి ఈఎస్ఐ ఆస్పత్రి పడకలను 100కి పెంచాలని నిర్ణయించింది. కర్నూలు జిల్లాలో సౌర విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు కాకినాడలో గ్రీన్ అమ్మోనియా ప్లాంట్‌కు ఓకే చెప్పారు. గతంలో ఆగిపోయిన పనులను పునరుద్దరించాలని నిర్ణయించారు. సూపర్ సిక్స్‌పైనా కేబినెట్‌లో చర్చించారు. వీటితో పాటు మరికొన్ని కీలక అంశాలకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. కేబినెట్ ముగిసిన తర్వాత మంత్రులతో సీఎం విడిగా సమావేశం అయ్యారు. జనవరి 8న ప్రధాని మోదీ వైజాగ్‌కు రానున్నారు. ఈ సందర్భంగా ప్రధాని రాష్ట్ర పర్యటనపై కేబినెట్‌లో చర్చించనట్లు తెలుస్తోంది. పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రధాని శంకుస్థాపనలు చేస్తారని.. ప్రధాని రాక సందర్భంగా భారీ ఏర్పాట్లు చేయాలని మంత్రులకు సీఎం చెప్పినట్లు సమాచారం.

## బోరుగడ్డ అనిల్‌కు హైకోర్టులో...

# చుక్కెదురు!

**రౌడీషీటర్ బోరుగడ్డ అనిల్ బెయిల్ పిటిషన్‌ను ఏపీ హైకోర్టు కొట్టివేసింది**

- నిందితుడు సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెట్టడమే పనిగా పెట్టుకున్నారా?
- ఇలాంటి వారిని క్షమించడానికి వీల్లేదని తేల్చి చెప్పింది..
- అనుచిత పోస్టుల వ్యవహారంలో నమోదైన 2 కేసుల్లో ఇప్పటికే ఛార్జిషీట్ దాఖలైంది
- పోలీసులు సైతం అతనివైపు చూడాలంటేనే భయపడే పరిస్థితి..
- జగన్‌ను అన్నా అని సంబోధిస్తూ తానూ పులివెందులకు చెందినవాడినేనంటూ అంటకాగాడు
- జగన్‌ను వ్యతిరేకిస్తూ మాట్లాడితే చంపేస్తానంటూ బెదిరింపులకు దిగేవాడు
- చంద్రబాబునాయుడు, పవన్‌కల్యాణ్, లోకేశ్‌ను ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు
- ప్రతిపక్షాలకు చెందిన మహిళల గురించి అసభ్యకరంగా మాట్లాడి దూషించేవాడు
- అప్పట్లో జగన్ పేరు చెప్పి గుంటూరు నగరంలో దందాలు, దౌర్జన్యాలతో హల్‌చల్ చేశాడు
- నాడు అధికార పార్టీ వైకాపా అండదండలు ఉండటంతో ఇష్టారాజ్యంగా చెలరేగిపోయాడు
- జగన్ పేరు చెబుతుండటంతో పోలీసుల అతని వైపు కన్నెత్తి చూడలేదు


2లో




రౌడీషీటర్ బోరుగడ్డ అనిల్ బెయిల్ పిటిషన్‌ను ఏపీ హైకోర్టు కొట్టివేసింది. నిందితుడు సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెట్టడమే పనిగా పెట్టుకున్నారా?

**అమరావతి :** రౌడీషీటర్ బోరుగడ్డ అనిల్ బెయిల్ పిటిషన్‌ను ఏపీ హైకోర్టు కొట్టివేసింది. నిందితుడు సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెట్టడమే పనిగా పెట్టుకున్నారా? అని వ్యాఖ్యానించింది. ఇలాంటి వారిని క్షమించడానికి వీల్లేదని తేల్చి చెప్పింది. పిటిషనర్‌కు పూర్వ నేర చరిత్ర ఉందని పోలీసులు కోర్టుకు తెలిపారు. అనుచిత పోస్టుల వ్యవహారంలో నమోదైన 2 కేసుల్లో ఇప్పటికే ఛార్జిషీట్ దాఖలైందని చెప్పారు. సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెట్టిన వ్యవహారంలో బోరుగడ్డ అనిల్‌పై అనంతపురం నాలుగో పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో ఆయన బెయిల్ కోసం పిటిషన్ దాఖలు చేసుకోగా.. తాజాగా గురువారం హైకోర్టు కొట్టివేసింది. వైకాపా అధికారంలో ఉన్న ఐదేళ్ల కాలంలో బోరుగడ్డ అనిల్ అరాచకానికి హద్దే లేకుండా పోయింది. పోలీసులు సైతం అతనివైపు చూడాలంటేనే భయపడే పరిస్థితి కల్పించాడు. గుంటూరు నగరానికి చెందిన అనిల్.. కేంద్రమంత్రిగా పని చేసిన రాందాస్ అఠావలె అనుచరుడిగా చెప్పుకొంటూ రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడిగా చలామణి అయ్యాడు. జగన్‌ను అన్నా అని సంబోధిస్తూ తానూ పులివెందులకు చెందినవాడినేనంటూ వైకాపాతో అంటకాగాడు. జగన్‌కు తొత్తుగా వ్యవహరిస్తూ ప్రతిపక్షాలు, ప్రతిపక్షనేతలపై సభ్యసమాజం తలదించుకునేలా సామాజిక మాధ్యమాలు, టీవీ డిబేట్లలో ఇష్టానుసారం దూషణలు చేశాడు. వైకాపా ఐదేళ్ల పాలనలో జగన్‌కు వ్యతిరేకంగా ఎవరూ మాట్లాడినా



## 2024లో తిరుమల వెంకన్న హుండీ ఆదాయం

# ఎంతో తెల్సా..?

ఏడుకొండలపై కొలువు తీరిన వెంకన్న రికార్డుల మీద రికార్డులు సృష్టిస్తున్నారు. హుండీ ఆదాయంలో తగ్గేదేలే అంటున్నారు. రికార్డులను బద్దలు కొడుతూ కానుకలతో ఫుల్ కలెక్షన్లు రాబడుతున్నారు. దాంతో.. గత కొన్ని నెలలుగా శ్రీవారి.. నెలవారీ హుండీ ఆదాయం 100కోట్లకు ఏమాత్రం తగ్గడం లేదు.

నూతన సంవత్సరం నేపథ్యంలో గతేడాది తిరుమల శ్రీవారి హుండీ లెక్కలను టీటీడీ వెల్లడించింది. 2024లో హుండీ ద్వారా వెంకన్నకు 1,365 కోట్ల ఆదాయం వచ్చినట్లు తెలిపింది. ఈ లెక్కన.. సగటున ఒక్కో నెల హుండీ ఆదాయం 113.75కోట్లు టీటీడీ ఖాతాకు జమవుతోంది. సగటున ఒక్క రోజు హుండీ ఆదాయం 3.73కోట్లుగా రికార్డులకెక్కుతోంది. గతేడాదిలో జులై, ఆగస్టులో అత్యధికంగా 125 కోట్ల హుండీ ఆదాయం లభించింది. భక్తులు సామాజిక, ఆర్థిక స్థితిగతులతో సంబంధం లేకుండా కానుక ప్రియుడైన శ్రీ వేంకటేశ్వరునికి వ్యవసాయ ఉత్పత్తులు, బెల్లం, నవధాన్యాలు, పశువులు, బంగారం, వాహనాలు, విలువైన రాళ్లు, విదేశీ కరెన్సీ, భూమితో సహా వివిధ కానుకలను సమర్పిస్తూ ఉంటారు. శ్రీవారికి ముడుపులు కట్టి


..2వ పేజీలో

# రైతులకు గుడ్ న్యూస్..!!

**(మొదటిపేజి తరువాయి)** పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. పంట పండించే ప్రతి రైతుకు రైతు భరోసా అందించాలనే ముఖ్య ఉద్దేశంతో క్యాబినెట్ సబ్ కమిటీ ప్రత్యేక సమావేశం నిర్వహించిదన్నారు. ఈ మేరకు సబ్ కమిటీ రైతు భరోసా అమలు కోసం ప్రత్యేకంగా దరఖాస్తులు స్వీకరించింది.. రైతుల నుంచి జనవరి 5 నుంచి 7 వరకు దరఖాస్తులు స్వీకరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆ తర్వాత ఫీల్డ్ సర్వే, శాటిలైట్ మ్యాపింగ్ ఆధారంగా సాగు భూముల వివరాలు ధ్రువీకరించి, జనవరి 14 నుంచి రైతు భరోసా అమలు చేయనున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి.




**సాగులో లేని భూములకు భరోసా లేదు:** పంట పండించే ప్రతి రైతుకు రైతుభరోసా ఇవ్వాలని కేబినెట్ సబ్ కమిటీ నిర్ణయించింది. సాగులో లేని భూములకు రైతు భరోసా అందించకూడదని ప్రభుత్వం భావిస్తోంది. ధరణి పోర్టల్ ప్రకారం 1.53 కోట్ల ఎకరాల వ్యవసాయ భూమి ఉందని తేల్చగా, సాగులో లేని భూములను తొలగించిన తరువాత 1.30 కోట్ల ఎకరాలకు భరోసా అందించే అవకాశం ఉంది.

**సర్వే, శాటిలైట్ మ్యాపింగ్ ద్వారా భూముల గుర్తింపు:** రైతు భరోసా ప్రయోజనం నేరుగా సాగు చేస్తున్న రైతులకు అందేలా వ్యవసాయ అధికారులు ఫీల్డ్ సర్వే నిర్వహించనున్నారు. శాటిలైట్ మ్యాపింగ్ ద్వారా ఖచ్చితమైన సాగు భూములను గుర్తించేందుకు చర్యలు చేపట్టారు.

**ముగింపు దశకు చర్చలు:** రేపు సబ్ కమిటీ చైర్మన్ భట్టి విక్రమార్క, సీఎం రేవంత్ రెడ్డిని కలిసి రైతు భరోసా పై తుది నివేదిక అందించనున్నారు. ఈ చర్చల తరువాత, ఎల్లుండి క్యాబినెట్ సమావేశంలో రైతు భరోసా పై తుది నిర్ణయం వెలువడనుంది.

**రైతుల ఆకాంక్షలకు తగిన విధంగా...** ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు రైతులకు మేలుచేయడం లక్ష్యంగా ఉన్నాయని, రైతు భరోసా పథకం రైతుల ఆర్థిక స్థితిని బలోపేతం చేస్తుందనే నమ్మకం ఉందని మంత్రులు పేర్కొన్నారు.

## మద్యానికి బానిసై ఉరేసుకొన్న...
# కానిస్టేబుల్.. ఎక్కడంటే?

తెలంగాణా రాష్ట్ర వ్యాప్తంగా పలు చోట్ల పోలీస్ కానిస్టేబుల్స్ గత రెండు, మూడు నెలలుగా వరుస ఆత్మహత్యలకు పాల్పడుతున్న సంగతి తెలిసిందే. ఇందుకు గల కారణాలు వేర్వేరైనప్పటికీ ఈ వరుస ఆత్మహత్యను ప్రస్తుతం పోలీస్ శాఖలో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. ఈ క్రమంలో తాజాగా మరో కానిస్టేబుల్ మద్యానికి బానిసై ఇంట్లో ఉరేసుకుని సూసైడ్ చేసుకున్నాడు..

**హైదరాబాద్, జనవరి 2:** మద్యానికి బానిసైన ఓ పోలీస్ కానిస్టేబుల్ ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన బుధవారం మలక్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఆస్మాన్‌ఘడ్ ఎస్టీ బస్తీలో చోటుచేసుకుంది. గత కొంత కాలంగా కానిస్టేబుల్ మానసిక సమస్యలతో బాధపడుతున్నట్లు తోటి సిబ్బంది తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. 2014 బ్యాచ్‌కు చెందిన జాతావత్ కిరణ్ (36) హైదరాబాద్‌లోని ఫిలింనగర్ పోలీస్‌స్టేషన్‌లో గత కొంత కాలంగా విధులు నిర్వహిస్తున్నారు. ఆయన ఆస్మాన్‌ఘడ్ ఎస్టీ బస్తీలో కుటుంబ సభ్యులతో కలిసి నివాసం ఉంటున్నారు. కిరణ్‌కి భార్య, పదేళ్ల లోపు వయసున్న ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. వీరు నివాసం ఉంటున్న ఇంటిపై పోర్షన్‌లో అతడి సోదరుడు నివాసం ఉంటున్నారు కింది పోర్షన్‌లో కిరణ్ కుటుంబ సభ్యులు నివాసముంటున్నారు. కొంత కాలంగా మద్యానికి బానిసైన కిరణ్.. నిత్యం భార్యపిల్లలను వేధిస్తూ ఉండేవాడు. ఈ క్రమంలో కిరణ్ 4 రోజులు సెలవు తీసుకుని ఇంటికి వెళ్లాడు. అప్పట్నుంచి ఇంట్లో ఉన్న భార్య పిల్లలను ఇంటి నుంచి బయటికి పంపించి తలుపులు వేసుకొని తాగుతుండేవాడు. బుధవారం నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో ఇంటి వద్దనే ఉన్న కిరణ్ మరోమారు మద్యం సేవించి, భార్య పిల్లలతో గొడవ పడ్డాడు. అనంతరం వారిని బయటికి పంపించి తలుపులు వేసుకున్నాడు. దీంతో రోజు మాదిరిగానే అతడి భార్య, పిల్లలు ఇరుగు, పొరుగు ఇళ్లలో మధ్యాహ్నం 3 గంటల వరకు ఉండి.. భోజనం చేసేందుకని ఇంటికి వచ్చారు. తలుపులు ఎంత కొట్టినా లోపలి నుంచి ఎలాంటి స్పందన రాకపోవడంతో కిటికిలో నుంచి చూడగా ఫ్యాన్‌కు వేలాడుతూ కనిపించాడు. దీంతో బోరుమన్న అతడి భార్య, సోదరుడికి ఫోన్‌చేసి హుటాహుటీన కిరణ్‌ను యశోద ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే అతడు మృతి చెందినట్లు నిర్ధారించారు. మలక్‌పేట ఇన్‌స్పెక్టర్ పి నరేష్ మాట్లాడుతూ.. కానిస్టేబుల్ ఇంటికి వెళ్లి మృతదేహాన్ని ఉస్మానియా మార్చురీకి పోస్ట్‌మార్టం కోసం తరలించాం. భారతీయ న్యాయ సనాహిత (బిఎన్ఎస్) సెక్షన్ 108 కింద సూసైడ్ కేసు నమోదు చేశాం. మృతుడు గత కొంతకాలంగా డిప్రెషన్‌లో ఉన్నట్లు తెలుస్తుంది. కానిస్టేబుల్ మనోవేదనకు గల కారణాలు ఇంకా తెలియరాలేదని అన్నారు. కాగా గత రెండు నెలలుగా తెలంగాణలోని పలు రాష్ట్రాల్లో పలువురు కానిస్టేబుళ్లు వరుస ఆత్మహత్యలకు పాల్పడుతున్న సంగతి తెలిసిందే.



## 2024లో తిరుమల వెంకన్న హుండీ ఆదాయం
# ఎంతో తెల్సా..?

హుండీలో భక్తులు చెల్లించే కానుకలు టీటీడీకి కోట్ల రూపాయల ఆదాయాన్ని సమకూర్చుతున్నాయి. తిరుమలేశుడి హుండీ ఆదాయం ప్రతి నెల వంద కోట్లు క్రాస్ అవుతుండడంతో వెంకన్న ఆదాయం అంతకంతకూ పెరుగుతూనే ఉంది. ఎంతలా అంటే.. కొవిడ్ తర్వాత గత 33 నెలలుగా వంద కోట్ల ట్రెండ్ కంటిన్యూ అవుతోంది. ఈ క్రమంలోనే.. సామాన్య భక్తుల నుండి సంపన్నుల వరకు హుండీలో సమర్పిస్తున్న కానుకలతో గతేడాది శ్రీవారి హుండీ ఆదాయం 1,365 కోట్ల రూపాయలు దాటింది. హుండీ ద్వారా సగటు రోజువారీ సాధారణ రోజుల్లో రూ.3.6 కోట్లు, వారాంతాల్లో రూ.3.85 కోట్లుగా ఉంది. డిసెంబర్ 31న ఆలయానికి హుండీ ఆదాయం రూ.4.10 కోట్లు వచ్చినట్లు టీటీడీ తెలిపింది. గత ఏడాది సుమారు 99 లక్షల మంది భక్తులు తలలు నీలాలు సమర్పించగా 9 లక్షల మంది యాత్రికులు తమ మూడు కత్తెర్లు ఇచ్చారు.

2024లో శ్రీవారికి మొత్తం 1,365 కోట్ల హుండీ ఆదాయం లభించింది.

జనవరిలో 116.46 కోట్ల ఆదాయం

ఫిబ్రవరిలో 111.71 కోట్లు

మార్చిలో 118.49 కోట్లు

ఏప్రిల్‌లో 101. 63 కోట్లు

మే నెలలో 108.28 కోట్లు

జూన్‌లో 113.64 కోట్లు

జులైలో 125.35 కోట్లు

ఆగస్టులో 125.67 కోట్లు

సెప్టెంబర్‌లో 114.11 కోట్లు

అక్టోబర్‌లో 107.30 కోట్లు

నవంబర్‌లో 111.30 కోట్లు

డిసెంబర్‌లో 111.27 కోట్లు



మొత్తంగా.. ఏడుకొండలస్వామి ఆదాయం కొండలు కొండలుగా పెరుగుతూనే ఉంది. ఇక.. గతేడాది మొత్తం 2.55 కోట్ల మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నట్లు టీటీడీ ప్రకటించింది.

## బోరుగడ్డ అనిల్‌కు...
# హైకోర్టులో చుక్కెదురు

**(మొదటిపేజి తరువాయి)** వారిపై అసభ్యకర పదజాలంతో విరుచుకుపడేవాడు. జగన్‌ను వ్యతిరేకిస్తూ మాట్లాడితే చంపేస్తానంటూ బెదిరింపులకు దిగేవాడు. చంద్రబాబునాయుడు, పవన్‌కల్యాణ్, లోకేశ్‌ను ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేశాడు. ప్రతిపక్షాలకు చెందిన మహిళల గురించి అసభ్యకరంగా మాట్లాడి దూషించేవాడు. అప్పట్లో జగన్ పేరు చెప్పి గుంటూరు నగరంలో దందాలు, దౌర్జన్యాలతో హల్‌చల్ చేశాడు. నాడు అధికార పార్టీ వైకాపా అండదండలు ఉండటంతో ఇష్టారాజ్యంగా చెలరేగిపోయాడు. జగన్ పేరు చెబుతుండటంతో పోలీసుల అతని వైపు కన్నెత్తి చూడలేదు.

# న్యూ ఇయర్‌కు ఎంజాయ్ చేద్దామని గోవా వెళ్లాడు..
## చివరకు శవమై తిరిగొచ్చాడు..

తాడేపల్లిగూడెం ప్రాంతానికి చెందిన 8మంది స్నేహితులు డిసెంబర్ 29న ఆదివారం రాత్రి గోవాలోని ఓ రెస్టారెంట్‌లో దిగారు.. కలంగుటే బీచ్‌లోని మెరీనా షాక్ దగ్గర 31న అర్ధరాత్రి ఫుడ్ ఆర్డర్ విషయంలో వీరికి.. హోటల్ సిబ్బందికి మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. మాటా మాటా పెరగడంతో హోటల్ సిబ్బంది తేజపై కర్రలతో దాడి చేశారు.

గోవాలో తాడేపల్లిగూడెం యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు. నూతన సంవత్సర వేడుకలకు ఆంధ్రప్రదేశ్ నుంచి 8 మంది మిత్రుల బృందం గోవా వెళ్లింది. హోటల్లో ఫుడ్ ఆర్డర్ తీసుకునే విషయంలో తలెత్తిన వివాదంతో ఘర్షణ జరిగినట్టు స్థానికంగా వార్తలు వచ్చాయి. రాత్రి 1గంట సమయంలో అదనపు ఫుడ్ ఆర్డర్లు తీసుకోవడానికి రెస్టారెంట్ నిర్వాహకులు నిరాకరించడంతో వాగ్వాదం మొదలైనట్టు తెలుస్తోంది. ఇదే విషయంలో ఇరు వర్గాల మధ్య వాగ్వాదం జరిగినట్టు చెబుతున్నారు. తాడేపల్లిగూడెం ప్రాంతానికి చెందిన 8మంది స్నేహితులు డిసెంబర్ 29న ఆదివారం రాత్రి గోవాలోని ఓ రెస్టారెంట్ లో దిగారు.. కలంగుటే బీచ్‌లోని మెరీనా షాక్ దగ్గర 31న అర్ధరాత్రి ఫుడ్ ఆర్డర్ విషయంలో వీరికి.. హోటల్ సిబ్బందికి మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. మాటా మాటా పెరగడంతో హోటల్ సిబ్బంది తేజపై కర్రలతో దాడి చేశారు. ఈ ఘటనలో తలకు తీవ్ర గాయాలయ్యాయి. హోటల్ సిబ్బంది దాడిలో తీవ్రగాయాలతో తేజ మృతి చెందినట్టు నార్త్ గోవా ఎస్పీ అక్షత్ కౌశల్ తెలిపారు. కేసు నమోదు చేసిన పోలీసులు



నేపాల్ కు చెందిన హోటల్ యజమాని అగ్నెల్ సిల్వేరా అతని కుమారుడు షుబర్ట్ సిల్వేరియా, పనిచేసే సిబ్బంది అనిల్ బిస్తా, సమల్ సునార్లను అరెస్టు చేశారు. ఇదలా ఉంటే.. రెస్టారెంట్‌లో కొందరు యువతి పట్ల అసభ్యకరంగా ప్రవర్తించారని, అదే విషయంలో గొడవ జరిగిందంటున్నారు మృతుడి బంధువులు.. రెస్టారెట్ ఓనర్ కొడుకు అసభ్యకరంగా ప్రవర్తించడంతోనే గొడవ జరిగిందని.. కర్రలతో దాడి చేశారని పేర్కొంటున్నారు. ఈ వ్యవహారంపై బాధితుల సమాచారంతో స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లారు.. దీంతో అధికారులు గోవా ప్రభుత్వ అధికారులతో మాట్లాడారు.. దీంతో అక్కడి పోలీసులు రవితేజ మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించారు.. అనంతరం ప్రత్యేక విమానంలో తాడేపల్లిగూడెంకి తరలించారు. అనంతరం స్వస్థలంలో అంత్యక్రియలు పూర్తయ్యాయి.

## దలాల్ స్ట్రీట్‌లో బుల్ రన్.. ? 6 లక్షల కోట్లు పెరిగిన
# మదుపర్ల సంపద

**దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ లాభాల్లో ముగిశాయి. ఆటో, ఐటీ, ఫైనాన్షియల్ స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతుతో రాణించాయి.**

**ముంబయి:** చాలా రోజుల తర్వాత దలాల్ స్ట్రీట్ కళకళలాడింది. అయితే నష్టాలు.. లేదంటే ఓ మోస్తరు లాభాలకే పరిమితమైన సూచీలు.. చాలా రోజుల తర్వాత భారీ లాభాలను నమోదు చేశాయి. ముఖ్యంగా ఫైనాన్షియల్, ఆటో, ఐటీ రంగ షేర్లలో కొనుగోళ్ల మద్దతుతో సూచీలు రాణించాయి. సెన్సెక్స్ ఓ దశలో 1500 పాయింట్ల మేర పెరగ్గా.. నిఫ్టీ దాదాపు 450 పాయింట్లు రాణించి 24,200 మార్కుకు చేరువైంది.




మదుపర్ల సంపదగా భావించే బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ ఒకేరోజు రూ.6 లక్షల కోట్లు పెరిగి రూ.450 లక్షల కోట్లకు చేరింది. సెన్సెక్స్ ఉదయం 78,657.52 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 78,507.41) లాభాల్లో ప్రారంభమైంది. ఉదయం కాసేపు ఓ మోస్తరు లాభాల్లో ట్రేడయిన సూచీ.. తర్వాత భారీ లాభాల్లోకి వెళ్లింది. ఇంట్రాడేలో 80,032.87 వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 1,436.30 పాయిట్ల లాభంతో 79,943.71 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 445.75 పాయింట్ల లాభంతో 24,188.65 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ మాత్రం మరో 10 పైసలు క్షీణించి 85.74కి చేరింది. సెన్సెక్స్ 30 సూచీలో ఒక్క సన్‌ఫార్మా మినహా మిగిలిన అన్ని సూచీలూ లాభాల్లో ముగిశాయి. ముఖ్యంగా బజాజ్ ఫిన్‌సర్వ్, బజాజ్ ఫైనాన్స్, మారుతీ సుజుకీ, మహీంద్రా అండ్ మహీంద్రా, టైటాన్ షేర్లు రాణించాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 75 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 2649 డాలర్ల వద్ద కొనసాగుతోంది. డిసెంబర్ నెలకు సంబంధించి వెలువడిన ఆటోమొబైల్ టోకు విక్రయ గణాంకాలు మదుపర్లను మెప్పించాయి. సాధారణంగా డిసెంబర్ విక్రయాలు నెమ్మదిస్తుంటాయి. అందుకు భిన్నంగా అంచనాలు మించి విక్రయాలు నమోదు కావడం పాజిటివ్ సెంటిమెంట్‌కు కారణమైంది. ఐషర్ మోటార్స్ 25 శాతం వార్షిక వృద్ధిని నమోదు చేయగా.. మారుతీ సుజుకీ 30 శాతం వృద్ధిని కనబరిచింది. దీంతో ఐషర్ మోటార్స్ 8 శాతం మేర రాణించగా.. మారుతీ సుజుకీ షేరు విలువ ఐదు శాతానికి పైగా పెరిగింది. డిసెంబర్ త్రైమాసికంతో పాటు 2025లోనూ ఐటీ కంపెనీలు మెరుగైన రెవెన్యూ వృద్ధిని కనబరిచే అవకాశం ఉందన్న సీఎల్ఎస్ఏ, సిటీ బ్రోకరేజీ సంస్థల అంచనాలు ఐటీ స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతుకు కారణమైంది. దీంతో ఇన్ఫోసిస్, టీసీఎస్, హెచ్‌సీఎల్ టెక్, టెక్ మహీంద్రా షేర్లు నేడు రాణించాయి. డిసెంబర్ నెలకు సంబంధించి వెలువడిన జీఎస్టీ గణాంకాలు సైతం మదుపర్లను మెప్పించాయి. గతేడాది డిసెంబర్‌తో పోలిస్తే 7 శాతం వృద్ధితో రూ.1.77 లక్షల కోట్లుగా జీఎస్టీ వసూళ్లు నమోదు కావడం.. ఆర్థిక వ్యవస్థ మెరుగవుతోందన్న సంకేతాలు వెలువడ్డాయి. ఆటో, ఫైనాన్షియల్ వంటి రంగాలకు నుంచి వస్తున్న గణాంకాలు.. మెరుగైన క్యూ3 ఫలితాల నమోదు కావొచ్చన్న అంచనాలకు కారణమైంది. బ్యాంకింగ్, ఫైనాన్షియల్ స్టాక్స్ బలంగా పుంజుకోవడంతో సూచీలు రాణించాయి. ముఖ్యంగా బజాజ్ ఫిన్‌సర్వ్, బజాజ్ ఫైనాన్స్‌తో పాటు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, కోటక్ మహీంద్రా బ్యాంక్, ఇండస్ ఇండ్ బ్యాంక్ షేర్లు రాణించడం సూచీలకు కలిసొచ్చింది. టెక్నికల్‌గా నిఫ్టీ 200 రోజుల మూవింగ్ యావరేజీకి పైకి చేరుకోవడంతో బలమైన కొనుగోళ్ల మద్దతు లభించిందని అనలిస్టులు చెబుతున్నారు.

## ఓర్నీ.. పొల్లాలోనే టమాటాలను తగలబెడుతున్న
# రైతులు..ఎందుకంటే?

పొల్లాలోనే టమాటాలను రైతులు తగలబెడుతున్నారు. తిన్న టమాటాలను ఎందుకు తగలబెడుతున్నారని అనుకుంటున్నారా? అసలు ఏం జరిగిందంటే? మెదక్ జిల్లా శివంపేట మండలం నవాబ్‌పేట టమాటా రైతులు గిట్టుబాటు ధర లేక పంటను తగలబెట్టుకుంటున్నారు. ఎక్కువమంది రైతులు టమాట సాగు చేశారు. ముఖ్యంగా మెదక్, నర్సాపూర్ ప్రాంతాలు హైదరాబాద్‌కి దగ్గరగ ఉండడంతో పండిన పంటను హైదరాబాద్‌కి తరలించేవారు.

టమాట రైతులను కష్టాలు వెంటాడుతున్నాయి. ప్రస్తుతం టమాటకి మార్కెట్లో సరైన ధర లేకపోవడంతో.. టమాటా పండించిన రైతులకు ఇబ్బందులు తప్పడం లేదు. పెట్టిన



పెట్టుబడి సైతం రావడం లేదని చాలామంది రైతులు వారు పండించిన టమాటలను తగలబెడుతున్నారు. మరికొంతమంది పొలాల్లోనే వదిలి వేస్తున్నారు. పెట్టిన పెట్టుబడి కూడా రావడం లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సీజనల్ పంటైన టమాట సాగు నష్టాల బాటలో ఉంది. మెదక్ జిల్లా శివంపేట మండలం నవాబ్‌పేట టమాటా రైతులు గిట్టుబాటు ధర లేక పంటను తగలబెట్టుకుంటున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో చాలా చోట్ల వరిసాగుతో పాటు కూరగాయలు పండిస్తారు. సీజనలో పండించే పంటైన టమాటను ఎక్కువగా పండిస్తారు. ఈసారి కూడా వాతావరణం అనుకూలించడంతో ఎక్కువమంది రైతులు టమాట సాగు చేశారు. ముఖ్యంగా మెదక్, నర్సాపూర్ ప్రాంతాలు హైదరాబాద్‌కి దగ్గరగ ఉండడంతో పండిన పంటను హైదరాబాద్‌కి తరలించేవారు. కాగా ఈసారి టమాట పంటకు రేటు లేకపోవడం బాధాకరమని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చాలా చోట్ల పండిన పంటను సైతం వదిలి వేస్తున్నారు. ఒక బాక్స్‌కి రూ.50 కూడా రావడం లేదని, అలాంటప్పుడు మార్కెట్‌కి తీసుకుపోయిన లాభం లేదని, రవాణా ఖర్చులు మీద పడుతున్నాయని రైతులు అంటున్నారు. ప్రభుత్వం పట్టించుకోని టమాటా రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు. సబ్సిడీలు కేటాయించిన పెట్టుబడి నష్టం తగ్గుతుందని అంటున్నారు. ఇక ఏ సమయంలో ఏ సాగు చేస్తే బాగుంటుందో ప్రభుత్వం సూచనలు ఇచ్చి అవగాహన కల్పించడం వల్ల నష్టపోయిన రైతు ఆత్మహత్యలు తగ్గే అవకాశం ఉంటుంది. హైదరాబాద్‌కి సమీపంలోనే ఉండి టమాట సాగు చేసే రైతులు బోయిన్పల్లి మార్కెట్‌కు ఎగుమతి చేస్తారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో టమాట బాక్స్ ధర రూ.100 ఉంది. ఒక టమాట బాక్సు తరలించడానికి రూ.35 అవుతుంది. కమిషన్లు అన్ని పోను రూ.40 కూడా సరిగ్గా మిగిలే అవకాశం లేదు. ఇక పోతే పండించిన పంట తెంపడానికి ఒక మనిషికి కూలీ రూ.400 వరకు అవుతోంది. ఒకరోజు మొత్తంలో 10 బాక్సులు తెంపగలడు ఒక కూలీ, ఆటో కిరాయిలు, కమిషన్లు పోను ఏమి మిగలకపోవడంతో పండించిన పొలంలోనే పంట వదిలేస్తున్నామంటూ ప్రభుత్వం స్పందించి గిట్టుబాటు ధర కల్పించాలంటూ రైతులు కోరుతున్నారు.

## కిశోర వికాసంపై రిసోర్స్ పర్సన్స్‌కు శిక్షణ

**జగ్గయ్యపేట జనవరి02 సూర్య న్యూస్ :** వత్సవాయి మండలకేంద్రంలో ఐసిడిఎస్ సిడిపిఓ లక్ష్మీ భార్గవి,ఎసిడిపిఓ నాగమణి ఆధ్వర్యంలో కిషోర్ వికాసం గురించి విలేజ్ లెవెల్ రిసోర్స్ పర్సన్స్ కి గురువారం శిక్షణ ఇచ్చారు. ముఖ్యంగా కిషోరీ బాలికలకు నాణ్యమైన విద్య, సంపూర్ణ ఆరోగ్యం, ఆహారం,లింగ వివక్షత, నైపుణ్యం, ఉపాధి, ఆత్మ రక్షణ, మానవ అక్రమ రవాణా, బాల్యవివాహాలను ఆరికట్టడం లైంగిక వేధింపుల నుండి రక్షణ,వ్యక్తిగత రుతుస్రావ పరిశుభ్రత,మొదలైన విషయాలలో ఈ కార్యక్రమం ద్వారా అవగాహన కల్పించేందుకు విలేజ్ లెవెల్ రిసోర్స్ పర్సన్స్ కి ట్రైనింగ్ ఇచ్చారు.విలేజ్ లెవల్ రిసోర్స్ పర్సన్స్ గ్రామాలలో ఉన్న హై స్కూల్, అప్పర్ ప్రైమరీ స్కూల్లో ఉన్న కిషోర్ బాలికలకు సంబంధిత అంశాలలో అవగాహన కల్పించి వారికి సహాయపడేలా చూడటం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని సీడీపీఓ తెలిపారు.విలేజ్ లెవెల్ రిసోర్స్ పర్సన్స్ గా ప్రతి గ్రామం నుండి వెల్ఫేర్ అసిస్టెంట్, మహిళా పోలీస్, అంగన్వాడీ కార్యకర్త ,ఏఎన్ఎం మరియు స్కూల్ టీచర్ మెంబర్స్ గా ఉంటారు గ్రామాలలో ఉన్న కిషోర్ బాలికలను గ్రూపులుగా ఏర్పాటు చేసి వారికి పై విషయాలపై అవగాహన ఇవ్వాల్సిన బాధ్యత వీరిపై ఉంటుందని ఏసీడీపీఓ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాంబాబు,స్కూల్ హెచ్ఎం అశోక్ కుమార్, హెల్త్ సూపర్వైజర్ ఉషారాణి , ప్రియదర్శిని, అడ్వకేట్ బసవరాజు పాల్గొన్నారు.



## నూతన సంవత్సర వేడుకల్లో వచ్చిన పుస్తకాలు,పెన్నులు స్కూళ్లకు పంపిణీ

**విద్యార్థులకు ఉపయోగపడే పుస్తకాలు,పెన్నులు తెచ్చిచ్చిన వారందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు ఎమ్మెల్యే సత్యానందరావు**

**ఆత్రేయపురం జనవరి 02 సూర్య న్యూస్ :** నూతన సంవత్సర వేడుకలలో వచ్చిన పుస్తకాలు,పెన్నులను కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పలు పాఠశాలల విద్యార్థులకు పంపిణీ చేశారు. కొత్తపేట మండలం వాడపాలెం హైస్కూల్ లో పుస్తకాలు పెన్నులు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన సంవత్సరం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపేందుకు అభిమానంతో వచ్చే వారిని పూల దండలు,బుకేలు వంటివి వద్దని విద్యార్థులకు ఉపయోగకరమైన పుస్తకాలు, పెన్నులు వంటివి తీసుకురావాలని ముందుగా తెలియజేశామన్నారు.ఆ విధంగానే నియోజకవర్గ ప్రజలు,కూటమి పార్టీల కుటుంబసభ్యులు, అధికారులు, ఉద్యోగులు, అభిమానులు పెన్నులు, పుస్తకాలు తీసుకొచ్చారని వాటినే విద్యార్థులకు ఉపయోగపడేలా స్కూళ్లకు అందించడం జరిగిందన్నారు.వాడపాలెం హైస్కూల్,వానపల్లి హైస్కూల్,బిళ్లకుర్రు కొత్తపాలెం హైస్కూల్ లలో ఈ పుస్తకాలు,పెన్నులు పంపిణీ చేయడం జరిగింది తెలిపారు. ఇలా విద్యార్థులకు ఉపయోగకరమైన పుస్తకాలు,పెన్నులు వంటివి తెచ్చిన వారికి సత్యానందరావు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో త్సమా బాబు, బండారు బుల్లితతా, సింగిరెడ్డి గోవిందా స్వామి,చిక్కట్ల అబ్బు, కడియం చిన్న, కోలా రాంబాబు, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





## విద్యార్థులు సైన్స్ పై పూర్తి పట్టు సాధించాలి

**: ఎమ్మెల్యే సత్యానందరావు**

**కొత్తపేట హైస్కూల్ లో మండల లెవెల్ సైన్స్ ఫెయిర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే**

**కొత్తపేట జనవరి 02సూర్య న్యూస్ :** విద్యార్థి దశలోనే విద్యార్థులు సైన్స్ పై పూర్తి పట్టు సాధించాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు.కొత్తపేట బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి సైన్స్ ఫెయిర్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు. మండలంలోని పలు గ్రామాల పాఠశాలల విద్యార్థులు రూపొందించిన పరికరాలను పరిశీలించిన ఆయన విద్యార్థులను పరికరాల పని తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని అందుకోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. విద్యార్థుల విజ్ఞానాన్ని పెంపొందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు.అందులో భాగంగానే విద్యార్థులకు ఈ ప్రభుత్వం ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తోందని తెలిపారు. అలాగే ఈ సైన్స్ ఫెయిర్ లో పాల్గొన్న విద్యార్థులకు సత్యానందరావు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కంఠంశెట్టి శ్రీనివాస్, బూసి జయలక్ష్మి భాస్కరరావు,వీళ్ళ మారుతీ,మిద్దె ఆదినారాయణ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





## నూతన భవన నిర్మాణ పనులు ప్రారంభం

**పులివెందుల జనవరి02 సూర్య న్యూస్:** పట్టణంలోని కొత్త బస్టాండ్ పక్కన హౌసింగ్ కాలనీకి వెళ్లే 100 అడుగుల రోడ్ సమీపంలో స్నేహిత అమృత హస్తం సేవాసమితి నిర్మిస్తున్న నూతన భవన నిర్మాణం లో భాగంగా నీటి వసతి కొరకు బోరు బావి వేయించారు. ఇందులో 240 అడుగుల మేర బోర్ వేయడం తో దాదాపు 2.5 అంగుళాల మేర నీళ్లు పడినట్లు స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణం లో నీటి ఆవశ్యకత ను దృష్టిలో ఉంచుకుని ముందు గా బోరు వేయించామని, తదుపరి పనులు ప్రారంభించేందుకు దాతలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని ఆయన కోరారు. ఏ సందర్భంలో అయినా భవన నిర్మాణం లో భాగస్వాములు కాదలచిన దాతలు 9966509364 కి సంప్రదించవలసినదిగా ఆయన కోరారు. ఈ కార్యక్రమం లో సేవాసమితి సభ్యులు నాగేంద్ర, పద్మనాభయ్య, మహమ్మద్ రఫీ, రాజశేఖర్ గుప్తా,రవి కుమార్,ప్రతాప్, రాజా, బండారు రాజు, నేత్ర సేకరణ కేంద్రం టెక్నీషియన్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.



# ఇంటర్ విద్యార్థులకు కంచాలు గ్లాసులు పంపిణీ

**పోలవరం జనవరి 02సూర్య న్యూస్ :** జనవరి 4వ తేదీన ఇంటర్ విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ప్రారంభం కానున్న నేపథ్యంలోపోలవరం మండల కేంద్రం జూనియర్ కళాశాలలోని విద్యార్థులకు జనసేన పోలవరం మండల అధ్యక్షులు గుణపర్తి చిన్ని, ఉపాధ్యక్షులు తెలగంశెట్టి రాంప్రసాద్ లు సొంత ఖర్చులతో గురువారం 100 కంచాలు 100 గ్లాసులు ఉచితంగా అందజేశారు. గతంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఇంటర్ విద్యార్థులకు ప్రోత్సాహక నగదు అందజేత, గురువారం భోజనానికి అవసరమయ్యే కంచాలు గ్లాసులు అందించడం కాలేజీకి పలు సహాయ సహకారాలు అందిస్తున్న జనసేన పోలవరం మండల అధ్యక్షులు గుణపర్తి చిన్ని, ఉపాధ్యక్షులు తెలగంశెట్టి రాంప్రసాద్ లను ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల పోలవరం ప్రిన్సిపాల్ కె.సజని శాలువాలు కప్పి సన్మానించారు. సేవా దృక్పథం , దాతృత్వం గల వారి ప్రోత్సాహం వలన ప్రభుత్వం సంస్థలు నిరాటంకంగా గా కొనసాగుతున్నాయని కంచాలు గ్లాసులు ఉచితంగా అందజేసిన జనసేన నాయకులకు ప్రిన్సిపాల్ కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం గుణపర్తి చిన్ని మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇంటర్ విద్యార్థులకు నాణ్యమైన విద్య, అన్ని వసతులు కల్పించడంతోపాటు జనవరి 4వ తేదీ నుండి ఇంటర్ విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ప్రారంభించడం అభినందనీయమని ఈ పథకంతో ఇంటర్ విద్యార్థులకునాణ్యతతో కూడిన పౌష్టికాహారం అందుతాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కొణతాల ప్రసాద్, ఉడతా గణేష్, కుడిదల శ్రీను, సిద్ధన రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## స్త్రీ విద్యకు సావిత్రి బాయి పూలే కృషి

**నేడు సావిత్రి బాయి పూలే జయంతి : మహిళా టీచర్స్ డే**

**నంద్యాల జనవరి 02 సూర్య న్యూస్ :** విద్య ద్వారా సమాజంలో ఉన్న అసమానతలను చదును చేయడానికి 18 వ శతాబ్దంలోనే మహాత్మా జ్యోతిబా పూలే, సావిత్రిబాయి పూలే దంపతుల ప్రయత్నించారు. ముక్కవోయి వారి దీక్ష వల్ల అప్పటి సమాజంలో హీనస్థితిలో ఉన్న మహిళల జీవితాలకు అండ దొరికింది. భర్త జ్యోతిబా పూలే ప్రోత్సాహంతో స్వయంగా చదువుకున్న సావిత్రిబాయి దేశంలోనే మహిళా విద్యకు దారి దీపం అయింది.1840లో 9 ఏళ్ల సావిత్రిబాయి వివాహం 13 ఏళ్ల జ్యోతిరావు పూలే తో జరిగింది. మహిళ విద్య చాలా అవసరం అని గ్రహించి ముందు తన భార్య సావిత్రిబాయి కి చదువు నేర్పాడు జ్యోతిబా. భారతదేశ చరిత్రలోనే మహిళల విద్యను మొట్టమొదట ప్రవేశపెట్టి నాడు జ్యోతిబా పూలే. తన పొలం దగ్గర మామిడి చెట్లు నీడలో మొత్తం మొదటి పాఠశాల పెట్టాడు. ఆ పాఠశాలలో ఆయన అక్క సుగుణ అబ్బాయి భార్య సావిత్రిబాయి విద్యార్థులు. మహిళా విద్య ప్రయోగశాలగా ఆ పాఠశాల చరిత్రలో మిగిలిపోయింది.1848లో ఓ భవంతిలో స్త్రీల కోసం పాఠశాలను ఏర్పాటు చేశాడు పూలే. చదువు నేర్చుకునే క్రమంలో సావిత్రిబాయి ఎన్నో పుస్తకాలు చదివి మహిళ ఎంత దారుణ స్థితిలో ఉందో అర్థం చేసుకుంది. అదే సమయంలో అమెరికా నల్లజాతి వివక్ష వ్యతిరేక పోరాట నాయకురాలు థామస్ కార్క్స్ జీవిత చరిత్ర చదివి స్ఫూర్తి పొందింది. బ్రాహ్మణ స్త్రీలతో పాటు బహుజన మహిళా జనోద్ధరణ భర్తతోపాటు నడుంబిగించింది. మహిళలకు సంబంధించిన అన్ని కార్యక్రమాల్లో ఆమె ఇన్చార్జిగా వ్యవహరించింది.1851లో పూణేలో అమ్మాయిల కోసం మరో స్కూల్ ప్రారంభించారు. మెల్లమెల్లగా పోలేదు దంపతులు 18 పాఠశాలలను స్థాపించారు. అయితే నాటి చందసవాదులు సావిత్రిబాయి మామగారిని ఆయన కొడుకు కోడలు శాస్త్ర విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని రెచ్చగొట్టేవారు. దీంతో పోలేదు దంపతులను మామగారు ఇంటి నుండి వెళ్లగొట్టారు. అయినా ఆ దంపతులు తమ మార్గాన్ని మార్చుకోలేదు. ఆత్మహత్య చేసుకోబోతున్న కాశీ భాయ్ అనే గర్భవతి అయిన బ్రాహ్మణ వితంతు మహిళను కాపాడి ఆమె కన్న పిల్లవాడిని దత్తత తీసుకొని యశ్వంతరావు అని పేరు పెట్టుకుని పెద్ద చేశారు.1876-77లో మహారాష్ట్రలో భయంకరమైన కరువు వచ్చి ప్రజలు ఆకలితో అలమటిస్తుంటే తమ సత్య శోభా సమాజ్ ద్వారా ఆహార సేకరణ చేసి ఆదుకున్నారు. ఆమె మంచి ఉపాధ్యాయులు కాదు కవయిత్రి కూడా. ఆమె రచించినటువంటి కావ్య పుష్పాలు అనే సంపుటి చాలా గొప్పది. ప్లేగు వ్యాధి వస్త్రాలకు సేవ చేస్తూ ఆ వ్యాధికి బలై 1897 మార్చి 10న తుది శ్వాస విడిచి ఎందరికో స్ఫూర్తిదాతగా నిలిచిన మహనీయురాలు సావిత్రిబాయి.



## వాహనాల పెండింగ్ చలానాల వసూలు

**జగ్గయ్యపేట జనవరి02 సూర్య న్యూస్ :** పట్టణ యస్ఐ జి రాజు,ట్రాఫిక్ యస్ఐ శ్రీనివాస్ వాహనాల పెండింగ్ చలానాల వసూలు ప్రత్యేక డ్రైవ్ ని నిర్వహిస్తున్నారు.ఇప్పటికీ నెలల తరబడి చలానాలు పెండింగ్ లో ఉన్నట్టి వాహనాలను సీజ్ చేస్తామని యస్ఐ రాజు ప్రకటన ద్వారా తెలియజేసారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా కోట్లలో వాహనాల చలానాలు పెండింగ్ లో ఉన్నాయని గత కొన్ని రోజులుగా జిల్లా అధికారుల ఆదేశాల మేరకు పట్టణంలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి చలానా నగదులను కట్టిస్తున్నామని అన్నారు. వాహనదారులు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా వాహనాల రూల్స్ ను పాటించాలని లేనియెడల జరిమానాలు తప్పవని ఎస్సైఅన్నారు.చింతలేని వాహనల ప్రయాణం అంటే ప్రభుత్వ నిబంధనలను పాటించి క్షేమంగా ఇంటికి చేరి కుటుంబంతో సంతోషంగా ఉండటమేనని అన్నారు.




## పలువురిని పరామర్శించిన మాజీ మంత్రి మాల గుండ్లశంకర నారాయణ

**గోరంట్ల డిసెంబర్ 02 సూర్య న్యూస్ :** పట్టణ కేంద్రంలో గురువారం పలువురు వైసిపి నాయకులను పరామర్శించారు. పట్టణంలోని వార్డు మెంబర్, వైసిపి నాయకులు రంగారెడ్డి అరోగ్య సమస్యల వల్ల ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకొని వారి స్వగృహం చేరుకొని ఆరోగ్య సమస్యలపై ఆరా తీసి తగు జాగ్రత్తలు తీసుకోవాలి సూచించారు. అలాగే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వడ్డీ అంజినప్ప భార్య వడ్డీ పెద్దక్క నిన్నటి రోజున మరణించారు విషయం తెలుసుకొని వారి ఇంటి వద్దకు వెళ్లి వడ్డీ అంజినప్ప ఆయన కుమారుడు ఎంపీటీసీ సోమశేఖర్ మరియు కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనోధైర్యాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో గోరంట్ల మేజర్ సర్పంచ్ సరోజ నాగే నాయక్, సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ పాటూరి శంకర్ రెడ్డి,బుల్లెట్ బాబు, విజయసింహారెడ్డి, సుధాకర్ రెడ్డి, ల్యాబ్ రామకృష్ణారెడ్డి, సమరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## జిల్లా అభివృద్ధికి కష్టపడి పని చేద్దాం

**అధికారులకు పిలుపునిచ్చిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ లను కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన వివిధ శాఖల అధికారులు, సిబ్బంది**

**కర్నూలు జనవరి 02 సూర్య న్యూస్ :** 2025 నూతన సంవత్సరంలో కర్నూలు జిల్లా అభివృద్ధికి మనమందరం సమిష్టిగా కష్టపడి పని చేద్దామని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులకు పిలుపునిచ్చారు. ఆంగ్ల నూతన సంవత్సర సందర్భాన్ని పురస్కరించుకొని గురువారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ డా.బి. నవ్య, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, జిల్లా అధికారులు, ఇతర సిబ్బంది జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా గారిని మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కలు, పుస్తకాలను అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తనను కలిసిన అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాను ప్రగతి పథంలో నడిపేందుకు జిల్లా అధికారులంతా కష్టపడి పని చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆశయాల కనుగుణంగా నూతన సంవత్సరంలో జిల్లా అభివృద్ధికి, సమిష్టిగా నూతనోత్తేజంతో పనిచేద్దామని కలెక్టర్ పేర్కొన్నారు. అలాగే జాయింట్ కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య ని జిల్లా అధికారులు, రెవిన్యూ శాఖ అధికారులు, సిబ్బంది కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.










## ఆలూరు నియోజకవర్గం మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ రేసులో... భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు హెచ్ చిదానందకు అవకాశం కల్పించాలి

**మండల కార్యదర్శి ఈ.సుధా డిమాండ్**

**హొళగుంద జనవరి02 సూర్య న్యూస్:** ఆలూరు నియోజకవర్గం లోని మార్కెట్ యార్డు కమిటీ చైర్మన్ రిజర్వేషన్ ఎస్సీ జనరల్ కు రావడంతో ఈ పదవిపై ఎంతోమంది ఆసక్తి చూపుతున్నారు. ఇందులో భాగంగానే హొళగుంద మండల భారతీయ జనతా పార్టీ ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన సీనియర్ నాయకులు హెచ్ చిదానందకు ఆలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ అవకాశాన్ని కల్పించాలని హొలగుంద మండల కార్యదర్శి ఈ.సుధా డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గురువారం ఆమె మీడియాతో మాట్లాడుతూ ఎన్నడూ లేని విధంగా ఆలూరు మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ రిజర్వేషన్ ఈసారి ఎస్సీ జనరల్ కు కావటం హర్షించదగ్గ విషయమని కూటమి ప్రభుత్వంలోనే ఆలూరు నియోజకవర్గ అభివృద్ధి సాధ్యం పడుతుందని అన్నారు. ఇందులో భాగంగానే కూటమిలోని భాగమైన బిజెపికి ఆలూరు మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ కేటాయించాలని అందుకే తమ పార్టీ తరఫున ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన సీనియర్ నాయకులు గత 30 సంవత్సరాల నుండి భారతీయ జనతా పార్టీకి ఎనలేని సేవలు చేసిన మండలానికి చెందిన జాతీయ కౌన్సిల్ మెంబర్ హెచ్ చిదానందకు ఎన్డీఏ కూటమిలో భాగంగా ఆలూరు నియోజకవర్గం మార్కెట్ యార్డు కమిటీ చైర్మన్ పదవి కేటాయించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా గతంలో బిజెపి నియోజకవర్గ బాధ్యులుగా ఉంటూ బిజెపి తరఫున ఎమ్మెల్యేగా కూడా పోటీ చేసిన వ్యక్తిగా చిదానంద ఉన్నారని, అంతేకాకుండా పార్టీపరంగా ఎన్నో రైతు సంబంధిత పోరాటాలలో కూడా ఆయన వంతుగా భాగస్వామిగా పనిచేశారని, పార్టీకి చిదానంద చేసిన అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని అలాగే పార్టీకి చిదానంద చేసిన ఎనలేని కృషిని కూడా దృష్టిలో ఉంచుకొని అధిష్టానం ఆలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవిని హెచ్ చిదానందకు కేటాయించాలని ఇందుకు తమ మండలం తరఫున బిజెపి నాయకులంతా డిమాండ్ చేస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల శాఖ నాయకులు ఏఈఎన్ ప్రసాద్, బెణకప్ప,జాంటి విరేష్, మహేష్ రామలింగ తదితరులు పాల్గొన్నారు.





సూర్య

శుక్రవారం 03 జనవరి, 2025

### ఎస్సీ ఉపకులాల వారీగా ప్రభుత్వ శాఖలు

# సమగ్రమైన వివరాలు ఇవ్వాలి

**ఏకసభ్య కమిషన్ సభ్యుడు రాజీవ్ రంజన్ మిశ్రా**

**షెడ్యూల్డు కులాల ఉప వర్గీకరణ కు సంబంధించిన అంశంపై**

**వ్యక్తులు,సంస్థల నుండి వినతిపత్రాలను స్వీకరించిన ఏక సభ్య కమిషన్**

**కర్నూలు జనవరి 02 సూర్య న్యూస్ :** షెడ్యూల్ కులాల్లోని ఉప కులాల వారీగా ఆయా శాఖల వారీగా సమగ్రమైన వివరాలను ఇవ్వాలని ఏకసభ్య కమిషన్ సభ్యుడు రాజీవ్ రంజన్ మిశ్రా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో షెడ్యూల్ కులాల్లోని ఉప వర్గీకరణ అంశానికి సంబంధించి ఏకసభ్య కమిషన్ సభ్యుడు రాజీవ్ రంజన్ మిశ్రా తొలుత జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు.. అనంతరం ఈ అంశంపై వ్యక్తులు, వివిధ సంస్థల నుండి వినతిపత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఏకసభ్య కమిషన్ సభ్యుడు రాజీవ్ రంజన్ మిశ్రా మాట్లాడుతూ ఆగస్ట్ 1, 2024 న వెలువరించిన సుప్రీంకోర్టు ఉత్తర్వుల ననుసరించి, ఎస్సీ ఉపకులాల వర్గీకరణ పై విచారణ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏక సభ్య కమిషనన్ ను ఏర్పాటు చేసిందన్నారు. రాష్ట్రం లోని అన్ని పూర్వపు జిల్లాల హెడ్ క్వార్టర్స్ లో జిల్లా అధికారులతో సమావేశాలు ఏర్పాటు చేయడంతో పాటు ఈ అంశంపై వ్యక్తులు, సంస్థల నుండి వినతి పత్రాలను స్వీకరిస్తున్నామని తెలిపారు. ఉప కులాల వారీగా ఆయా ప్రభుత్వ శాఖల ద్వారా సమగ్రమైన వివరాలను సేకరించి వాటి ఆధారంగా ఏక సభ్య కమిషన్ సిఫార్సులను చేయడం జరుగుతుందని రాజీవ్ రంజన్ మిశ్రా తెలిపారు. ఉప కులాల వారీగా కీలకమైన రంగలైన ఉపాధి, విద్య కు సంబంధించిన ప్రాతినిధ్యంతో పాటు సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య అంశాలకు సంబంధించిన వివరాలను అన్ని ప్రభుత్వ శాఖలు సమగ్రంగా ఇవ్వాలని ఆయన అధికారులను ఆదేశించారు.. ఇందుకు సంబంధించి ప్రొఫార్మా ఇవ్వడం జరిగిందని తెలిపారు.. డేటా లో కచ్చితత్వం ఉండాలని, ఎలాంటి పొరపాట్లు ఉండకూడదని ఆయన స్పష్టం చేశారు..చాలా జాగ్రత్త తో వివరాలను సేకరించాలని, అలాగే త్వరితగతిన పంపాలని సూచించారు.. జిల్లాలో స్వయం సహాయక సంఘాలు ఎన్ని ఉన్నాయి? ఉపకులాల వారీగా వారి వివరాలు ఇవ్వాలని డిఆర్డిఏ పిడిని ఆదేశించారు..అలాగే అన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించి లబ్ది పొందిన వారి వివరాలను కూడా సమగ్రంగా ఇవ్వాలని ఆయన అధికారులను ఆదేశించారు.ఆయా సంస్థలు,వ్యక్తుల నుండి వచ్చిన దరఖాస్తులను నిర్దేశించిన ప్రొఫార్మా లో పూర్తి వివరాలతో పొందుపరచి పూర్తి స్థాయి విశ్లేషణతో పంపాలని ఆయన అధికారులను ఆదేశించారు.. జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మాట్లాడుతూ ఎస్సీ ఉప కులాల వారీగా పూర్తి స్థాయిలో సమగ్రంగా వివరాలను పంపాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. 2011 జనాభా గణన ఆధారంగా ఎస్సీ కులాలకు సంబంధించిన గణాంకాలను కలెక్టర్ ఏక సభ్య కమిషన్ కి వివరించారు.




**వినతుల స్వీకరణ:-** అనంతరం షెడ్యూల్డ్ కులాల్లోని ఉపకులాల వర్గీకరణ కు సంబంధించి వ్యక్తులు, వివిధ సంస్థల నుంచి వినతులను ఏక సభ్య కమిషన్ రాజీవ్ రంజన్ మిశ్రా స్వీకరించారు.సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి తులసీ దేవి తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం పెంపొందించాలని

# ఎంపీడీవో రామన్

**ఆత్రేయపురం జవవరి 02సూర్య న్యూస్:** విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం పెంపొందించాలని మండల ఎంపీడీవో వెంకట్రామన్ అన్నారు. మండలంలో మండల విద్యాశాఖాధికారులు 1.2 వరప్రసాద్ పాచ్చా సాహెబ్ ఆధ్వర్యాన నిర్వహించిన మండల సైన్స్ ఫేర్ (విద్యా వైజ్ఞానిక ప్రదర్శన)లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, విద్యార్థులందరిలో సైన్స్ పై ఆశక్తి, అవగాహన పెంచాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. మహాత్మా గాంధీ ఎయిడెడ్ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ పి.ఎస్. రాజు మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయ ఆలోచన కలిగి ఉండాలన్నారు. ముదునూరి వెంకట రాజు ( గబ్బర్ సింగ్) మాట్లాడుతూ విద్యార్థుల్లో శృజనాత్మక నైపుణ్యాలను ప్రోత్సాహించాలని కోరారు. మండలంలో వివిధ పాఠశాలల నుండి విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టులను పరిశీలించి, విద్యార్థుల నైపుణ్యాలను ప్రశంసించారు. జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక కాబడిన ప్రాజెక్టులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు ఉచ్చిలి%ఱ% వెలిచేరు, ఎం.జి. ఎయిడెడ్ పాఠశాల, ఉషా అకాడమీ ర్యాలీ, మహర్షి విద్యానికేతన్ ఆత్రేయపురం. మండల స్థాయిలో ఎంపిక చేయబడిన ఈ పాఠశాలల ప్రాజెక్టులు ఈ నెల 4వ తారీఖున జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పి.గన్నవరంలో జరుగు జిల్లా స్థాయి పోటీలకు పంపబడతాయని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళీకృష్ణ, ప్రిన్సిపాల్ బి.వెంకటేశ్వర రావు, పి.డిలు నాగబాబు, రవిరాజ, మండలంలోని వివిధ పాఠశాలల నుండి వచ్చిన విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.






### మాజీ మంత్రివర్యులు పేట శాసనసభ్యులు ప్రత్తిపాటి బాటలో

# క్లస్టర్ ఇంచార్జ్ జంగా వినాయక రావు

**చిలకలూరిపేట జనవరి 03సూర్య న్యూస్ :** వైయస్సార్ కాలనీలో తెలుగుదేశం పార్టీ కార్యకర్త చాట్ల ప్రసాదరావు గత కొద్ది రోజులు క్రితం మరణించడం జరిగింది. ఆ వార్త తెలుసుకొని ఈరోజు వారి నివాసానికి చేరుకొని చాట్ల ప్రసాదరావు చిత్రపటానికి పూలమాలవేసి కుటుంబానికి పెద్ద మరణిస్తే ఆ కుటుంబం ఎంతో దుఃఖంతో ఉంటుందో అని ఆ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి 5000? రూపాయలు ఆర్థిక సహాయం చేసి ఏ సహాయం కావాలన్నా ఒక తోడబుట్టిన వాడిలా నన్ను అడగండి అని ఆ కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చి ధైర్యం చెప్పిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు క్లస్టర్ ఇంచార్జ్ జంగా వినాయక రావు , టిడిపి కౌన్సిలర్ జంగా సుజాత, టిడిపి నాయకులు రంగా , మధు, వెంకట్రావు ,వార్డు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



### జిల్లా ముఖ్య అధికారులు ప్రజాప్రతినిధులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన

# వైకాపా జిల్లా మహిళా అధ్యక్షురాలు మొలగవల్లి శశికళ కృష్ణమోహన్







**కర్నూలు బ్యూరో జనవరి 02 సూర్య న్యూస్:** నూతన సంవత్సర వేడుకలను వైకాపా జిల్లా మహిళా అధ్యక్షురాలు శశికళ కృష్ణమోహన్ దంపతులు గురువారం అట్టహాసంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు కుటుంబ సమేతంగా జిల్లాలోని ముఖ్య అధికారులు, నేతలు ప్రజాప్రతినిధులను మర్యాదపూర్వకంగా కలిసి వారికి పూలమాలలు సాలువాలతో సత్కరించటం తో పాటు వారికి తమ దంపతుల జ్ఞాపకార్థం కనకమహాదాసు జ్ఞాపికను సమర్పించారు. ఇందులో భాగంగా వారు జిల్లా ఎస్పీ బిందు మాధవ్, ఏ ఎస్ పి హుస్సేన్ పీర్, పత్తికొండ డి.ఎస్.పి వెంకటరమణ, కొనకొండ్ల ఎమ్మెల్సీ శివరామిరెడ్డి, మరియు ముఖ్య అధికారులతో పాటు వైకాపా కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎస్వీ మోహన్ రెడ్డి మరియు మాజీ కే డి సి సి అధ్యక్షులు విజయమ్మ, పత్తికొండ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కెంగాటి శ్రీదేవి, ఆలూరు ఎమ్మెల్యే బి విరుపాక్షి తదితరులను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరంలో జిల్లాలోని ప్రజలే కాక, ముఖ్యంగా రైతులు సుఖ సంతోషాలతో విలసిల్లాలని భగవంతుడు రాష్ట్ర మతక వర్షాలు సకాలంలో కురిసే రైతులకు లాభదాయకమైన పంటలతో పాటు సరసమైన గిట్టుబాటు ధరలను కూడా కల్పించాలని ఇందుకు రాష్ట్ర కూటమి ప్రభుత్వ కృషి చేయాలని అలాగే మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి సైతం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.





# అయ్యప్పల కన్నదానం చేసిన హైదరాబాద్ వాసి

**పామిడి జనవరి 02 సూర్య న్యూస్** పట్టణంలో ఉన్నటువంటి మాల ధరించిన స్వాములు అందరికీ గురువారం మాజీ పట్టణ కన్వీనర్ బి మోహన్ కృష్ణ కూతురు కుటుంబ సభ్యులు సాయి సుమన్ హారిక వీరి ఆధ్వర్యంలో అన్నదానం కుటుంబ సభ్యులు కొన్ని సంవత్సరాల నుంచి పామిడి పట్టణంలో ఉన్నటువంటి మాల ధరించిన వారికి అన్నదనం చేయాలని అనుకున్నాము అందులో భాగంగానే అన్నదాన కార్యక్రమం చేపట్టామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాల ధరించిన స్వాములు తెలుగుదేశం పార్టీనాయకులు పాల్గొన్నారు.



### సత్య సాయి శత జయంతి సేవా పురస్కారాన్ని

# అందుకున్న మ్యాజిక్ ఫ్యామిలీ

**మ్యాజిక్ ఫ్యామిలీ సేవలు నేటి సమాజానికి ఆదర్శం జిల్లా అధ్యక్షుడు కొండబాబు**

**ఆత్రేయపురం జనవరి 02సూర్య న్యూస్ :** సత్య సాయి శత జయంతి సేవా పురస్కారాన్ని మ్యాజిక్ ఫ్యామిలీ అందుకున్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాకి చెందిన శ్యామ్ జాదుగర్ మెగా మ్యాజిక్ ఫ్యామిలీ అనూస్ స్వచ్ఛంద సంస్థ ద్వారా నిర్వహిస్తున్న నిరంతర సేవా కార్యక్రమాలను గుర్తిస్తూ ఉబలంక సత్యసాయి సేవాసమితి ఎనిమిదవ వార్షికోత్సవం సందర్భంగా సత్యసాయి బాబా శతజయంతి సేవా పురస్కారం తో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సత్యసాయి సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు కొండబాబు మాట్లాడుతూ మ్యాజిక్ ఫ్యామిలీ ఇంట మార్చ్ 12న లండన్ ఫిజియోథెరపీస్ట్ మోహిత్ సీత లకు జరిగే వివాహము సందర్భంగా నిర్విరామ వంద సేవా కార్యక్రమాలు చేయడం నేటి సమాజం ఆదర్శంగా తీసుకుని ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో కాసిన ప్రభాకర్ రావు, నియోజకవర్గ సత్య సాయి సేవ సంఘం కన్వీనర్ వర్ధన్ రావు, ఊబలంక సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.



### ఎమ్మెల్యే తాతయ్యకు...

# కొండపల్లి ఉరుసు కమిటీ ఆహ్వానం

**జగ్గయ్యపేట జనవరి02 సూర్య న్యూస్ :** ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) కు కొండపల్లి హజరత్ సయ్యద్ షాబుఖారి బాబా దర్గా 428 వ ఉరుసు మహెూత్సవాలకు హాజరవ్వాలని కమిటీ సభ్యులు గురువారం ఆహ్వానం అందజేశారు. సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం హజరత్ సయ్యద్ షాబుఖారి బాబా దర్గా 428 వ ఉరుసు మహెూత్సవాలు జనవరి 9,10,11 తేదీలలో జరగనున్నాయి. ఈ ఉరుసు మహెూత్సవాలకు అతిథిగా రావాల్సిందిగా కమిటీ సభ్యులు తాతయ్యకు ఆహ్వానం అందించారు. ఈ కార్యక్రమంలో ఉరుసు కమిటీ సభ్యులు ఎస్ఎం పైజాన్, మహమ్మద్ అప్సర్, షేక్ మహబూబ్ సుభాని, షేక్ సమీవుల్లా, షేక్ అమనుల్లా, భాష, షమ్స్ తబరేజ్, షేక్ ఇబ్రహీం, షేక్ జిలాని, కత్తి రాజు,రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.




# కోటిమంది కార్యకర్తల బీమాకు అవగాహన ఒప్పందం

**యునైటెడ్ ఇండియాతో పార్టీ తరపున లోకేష్ ఎంఓయు**

**జనవరి 1నుంచే ఇన్సూరెన్స్ కవర్ అయ్యేలా అగ్రిమెంట్**

**అమరావతి జనవరి 02సూర్య న్యూస్** మరికొద్దిరోజుల్లో సభ్యత్వ నమోదు చారిత్రాత్మక మైలురాయిని చేరుకోబోతున్న నేపథ్యంలో కోటిమంది కార్యకర్తలకు ప్రమాద బీమా కల్పించేలా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఇన్సూరెన్స్ కంపెనీతో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు. ఉండవల్లి నివాసంలో జరిగిన కార్యక్రమంలో ఈమేరకు మంత్రి లోకేష్, యునైటెడ్ ఇండియా ఇన్స్యూరెన్స్, ప్రాగ్మాటిక్ ఇన్స్యూరెన్స్ బ్రోకింగ్ ప్రతినిధులు ఎంఓయుపై సంతకాలు చేశారు. కోటిమంది కార్యకర్తల కోసం ఒకేమారు ఇన్స్యూరెన్స్ సౌకర్యం కల్పించడం రాజకీయ పార్టీల చరిత్రలో ఇదే ప్రథమం. ఒప్పందం ప్రకారం జనవరి 1, 2025 నుంచి డిసెంబర్ 31,2025వరకు కోటిమంది కార్యకర్తల భీమా కోసం తొలివిడతలో రూ. 42కోట్ల రూపాయలు పార్టీ చెల్లించింది. వచ్చే ఏడాది కూడా దాదాపు ఇదే మొత్తంలో ప్రీమియం సొమ్మును పార్టీనే చెల్లిస్తుంది. ఈ ఒప్పందం ప్రకారం కార్యకర్తలకు రూ. 5లక్షల ప్రమాద భీమా లభిస్తుంది.



# కోడి పందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు

**జిల్లా కలెక్టర్ డీకే బాలాజి**

**కృష్ణా బ్యూరో జనవరి 02 సూర్య న్యూస్ :** సంక్రాంతి పండుగ సందర్భంగా కృష్ణా జిల్లాలో కోడి పందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ హెచ్చరించారు. గురువారం మధ్యాహ్నం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో పోలీసు, పశుసంవర్ధక, రెవెన్యూ, మున్సిపల్ తదితర శాఖాధికారులతో కోడి పందేల నిర్వహణ నిషేధంపై తీసుకోవాల్సిన చర్యలపై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడా కూడా కోడి పందేలు నిర్వహించకుండా సంబంధిత అధికారులు పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. ఇందుకోసం అధికారులతో కూడిన డివిజన్, మండల, గ్రామ స్థాయి టీములను ఏర్పాటు చేసి కోడి పందేలు నిర్వహించకుండా నిలువరించేందుకు పకడ్బందీ ప్రణాళికను రూపొందించాలని అన్నారు. కోడి పందేలు జరుగుతున్నాయన్న సమాచారం అందిన వెంటనే అక్కడకు వెళ్లి తగు చర్యలు తీసుకోవాలన్నారు. గతంలో కోడి పందేలు నిర్వహించినట్లు తెలిసిన ప్రాంతాలలో 144 సెక్షన్ విధించాలని చెబుతూ ఆదేశాలు అతిక్రమించిన వారిపై సెక్షన్ 10 ఏపి గేమింగ్ యాక్ట్ 1974, అదేవిధంగా సెక్షన్ 34 జంతుహింస నివారణ చట్టం ప్రకారం క్రిమినల్ చర్యలు తీసుకోవాలని, బెట్టింగులు, పేకాట శిబిరాలపై దాడులు చేసి కేసులు నమోదు చేయాలని చెప్పారు. గత సంవత్సరంలో కోడి పందేలు నిర్వహించిన వారిని, కత్తులు కట్టే వారిని గుర్తించి బైండోవర్ కేసులు నమోదు చేయాలన్నారు. కోడి పందేల నిర్వహణ నిషేధంపై గ్రామాలలో టాం టాం వేయించి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో మచిలీపట్నం, గుడివాడ, ఉయ్యూరు రెవెన్యూ డివిజన్ల అధికారులు కే స్వాతి, జి బాలసుబ్రమణ్యం, బిఎస్ హేలా షారోన్, పశుసంవర్ధక శాఖ అధికారి చిన్న నరసింహులు, జడ్పీ సీఈవో కన్నమనాయుడు, మచిలీపట్నం నగరపాలక సంస్థ కమిషనర్ బాపిరాజు, మార్కెటింగ్ ఎడి నిత్యానంద, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.





EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### మున్సిపల్ చైర్మన్, కమిషనర్ ,డి ఈ లకు
## శుభాకాంక్షలు తెలిపిన అర్‌ఓ



**చిలకలూరిపేట జనవరి 03 సూర్య న్యూస్** స్థానిక పురపాలక సంఘ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ పతి శ్రీ హరిబాబు నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ వేడుకలలో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి బాబు, మున్సిపల్ డి ఈ అబ్దుల్ రహీం లకు ఆర్వో సుబ్బారావు ,ఆర్ ఐ లు ఖాదర్, గిరి బాబు,సచివాలయ సిబ్బందితో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి స్వీట్లు తినిపించారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బందితోపాటు సచివాలయ రెవిన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధం

**- ఎస్సీ ఉప కులాల ఏకసభ్య కమిషన్ మిశ్రాకు మాల మహానాడు వినతి పత్రం**

**కర్నూలు బ్యూరో జనవరి 02 సూర్య న్యూస్:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీసుకున్న నిర్ణయాన్ని రద్దుచేసి ఎస్సీ వర్గీకరణను రద్దు చేయాలని, జిల్లా



మాల మహానాడు నాయకులు ఏసి ఉప కులాల ఏకసభ్య కమిషన్ మిశ్రాకు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా మాల మహానాడు నాయకులు మాట్లాడుతూ ఆర్టికల్ 341 ప్రకారం సుప్రీంకోర్టు తీర్పును, క్రిమిలేయరు రద్దు చేయాలని, రాష్ట్రంలో కులగణన చేసి, జనాభా నిష్పత్తి ప్రకారం 23% రిజర్వేషన్లు పెంచాలని, మాదాసి కురువ,మాదారి కురువ,బుడగ జంగాల వారిని, ఎస్సీ జాబితాలో నుండి తొలగించాలని వారికి రిజర్వేషన్స్ కల్పించకుండా ఉండాలని రాష్టంలో దళితులపైన దాడులు అధికమయ్యాయని ,ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల నమోదులపై అగ్రవర్ణాలు కౌంటర్ కేసులు పెట్టి దళితులను భయాందోళనకు గురి చేస్తున్నారని కావున ఎస్సీ వర్గీకరణ చేయరాదని ఏక సభ్య కమిషన్ రాజీవ్ రంజన్ మిశ్రా కు మాల మహానాడు నాయకులు సమస్యలను వివరించారు. అలాగే ఎస్సీ వర్గీకరణ పై పునరాలోచన చేసి వర్గీకరణ విషయాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో హెబ్బటం వన్నూరప్ప, కురుకుంద గోపాల్,ఈరన్న, బొజ్జప్ప,వెంకట రాముడు, తదితర మాలమహానాడు నాయకులు పాల్గొన్నారు.

### కర్నూలు రేంజ్ డిఐజి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు
## తెలియజేసిన జిల్లా ఎస్పీ



**కర్నూలు జనవరి 02సూర్య న్యూస్ :** 2025 నూతన సంవత్సరం సందర్భంగా కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపియస్ ని కర్నూలు జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్ గురువారం కర్నూలు రేంజ్ డిఐజి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## స్త్రీ శక్తి భవనంలో ఎస్ఎంసి సమావేశం

**ఉదయగిరి జనవరి 02 సూర్య న్యూస్ :** మండల కేంద్రమైన ఉదయగిరి స్త్రీ శక్తి భవనంలో పాఠశాలల అభివృద్ధికి పాఠశాల యాజమాన్య కమిటీల పాత్ర కీలకమైనది.



ఈరోజు ఉదయగిరి మండల విద్యాశాఖ అధికారి 2 శ్రీ తోట శ్రీనివాసులు గారి ఆధ్వర్యంలో మండల స్థాయి పాఠశాలల యాజమాన్య కమిటీ చైర్మన్ సభ్యుడు పాఠశాలల ప్రధానో పాధ్యాయులకు ఒకరోజు శిక్షణా తరగతుల కార్యక్ర మంలో విద్యాశాఖ అధికారి వారు మాట్లాడుతూ, పాఠశాలల అభివృద్ధికి పాఠశాలల యాజమాన్య కమిటీల పాత్ర కీలకమైనదని మరియు పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ లేదా సభ్యులు పాఠశాలలను తరచుగా సందర్శించి మధ్యాహ్న భోజనము, పాఠశాల పరిశుభ్రత, త్రాగునీరు తదితర అంశాలను పరిశీలిస్తూ, పాఠశాలల అభివృద్ధికి తగు చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. పాఠశాల యాజమాన్య కమిటీల విధులు బాధ్యతలను ప్రధానోపాధ్యాయులకు పాఠశాల యాజమాన్య కమిటీలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి అప్పాజీ ,రిసోర్స్ పర్సన్స్ గా రామకృష్ణారెడ్డి, ఫణి కుమార్, సుబ్బారెడ్డిలు పాల్గొన్నారు.

## భూసమస్యల పరిష్కారం కొరకే రెవెన్యూ సదస్సులు

**తహసిల్దార్ నజీర్ అహ్మద్**

**పులివెందుల జనవరి 02 సూర్య న్యూస్:** భూసమస్యల పరిష్కారం కొరకు రెవెన్యూ సదస్సులను నిర్వహించడం జరుగుతున్నదని తహసిల్దార్ నజీర్ అహ్మద్ పేర్కొన్నారు.



గురువారం పులివెందుల మండల పరిధిలోని రచ్చుమర్రి పల్లి గ్రామంలో ఆయన రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రైతు సమస్యల కొరకు నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ప్రజలు, రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రెవెన్యూ సదస్సులు జనవరి 8 వరకు కొనసాగుతాయని గతం లో రైతులు సమస్యల పరిష్కారం కొరకు ఆఫీసుల చుట్టూ తిరగాల్సి వచ్చేదని అలాంటి ఇబ్బందికరమైన పరిస్థితిని పరిష్కరించాలని ఎవరైతే భూ హక్కు దారులు ఉన్నారో వారికి భూమి చెందాలనే ముఖ్య ఉద్దేశంతో ప్రభుత్వానికి రైతులకు మధ్య ఉన్న సమస్య గాని రైతులకు రైతులకు మధ్య ఉన్న సమస్యలను పరిష్కరించాలన్న ఆశయంతో కృత నిశ్చయంతో ప్రభుత్వం ఈ రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. అనంతరం రైతుల నుంచి భూ సమస్యలకు సంబంధించిన అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, సిబ్బంది, రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

### పార్టీ శ్రేణులకు అభిమానులకునూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన
## జిడిసిసి బ్యాంక్ మాజీ చైర్మన్ మానం వెంకటేశ్వర్లు

**చిలకలూరిపేట జనవరి 02సూర్య న్యూస్** పట్టణంలోని పండరీపురంలో ఉన్న మాజీ జిడిసిసి బ్యాంక్ చైర్మన్ మానం వెంకటేశ్వర్లు నివాసంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు సందర్భంగా నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు టీడీపి నాయకులకు ముందుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్త సంవత్సరంలో ప్రజలు అష్టఐశ్వర్యాలు, ఆయురారోగ్యాలతో తులతుగాలని వారు ఆకాంక్షించారు. అందరికీ అన్నం పెట్టే అన్నదాతలు మరింత ఆదాయం పొంది సంతోషంగా ఉండాలని కోరారు. నూతన ఏడాదిలో ప్రజలు చేపట్టే ప్రతి పనికీ దేవుడు తోడుగా ఉండాలని, ఆయా పనుల్లో వారు విజయం సాధించాలని ఆకాంక్షించారు.ప్రతి ఒక్కరు నూతనోత్సాహంతో కొత్త సంవత్సరానికి స్వాగతం పలకాలని మానం వెంకటేశ్వర్లు కోరారు. ఆశలు, ఆశయాలు నిర్దేశించుకోవాలని, వాటిని నేరవేర్చుకుని బంగారు భవిష్య త్తుకు బాటలు వేసుకోవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నట్లు ఆయన చెప్పారు. కష్ట



కాలంలో పార్టీకి అండగా నిలిచి అధికారంలోకి తీసుకువచ్చేందుకు కష్టపడ్డ ప్రతి ఒక్క కార్యకర్తకు న్యాయం జరుగుతుందని సంయమనం పాటించాలని అన్నారు, ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు అయినప్పటికీ మన నాయకులు మాజీమంత్రివర్యులు స్థానిక శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు నియోజకవర్గంలో చాలా అభివృద్ధి పనులు శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు, తూబాడు గ్రామానికి చెందిన ముస్లిం మైనార్టీ నాయకులు ఏర్పాటుచేసిన కేక్ ను దగ్గుమల్లి సాంబశివరావు , సదాశివరావు ,షేక్ కరీముల్లా లతో కలిసి కట్ చేసి తెలుగుదేశం పార్టీ శ్రేణులకు ఆత్మీయులకు నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు , ఈ వేడుకలలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ నెల్లూరు సదాశివరావు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ కరిముల్లా, చిలకలూరిపేట రూరల్ మండల అధ్యక్షులు జవ్వాజి మదన్మోహన్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్ ఎస్ సుభాని,గంజి శ్రీనివాసరావు, ఆచ్చుకోలు బ్రహ్మ స్వాములు తదితరులు పాల్గొన్నారు.

### భూ రీ సర్వే సదస్సు...
## రైతులు పట్ల గొప్ప వరం

**రైతన్నల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ముందడుగులు**

**దుత్తలూరు జనవరి 02సూర్య న్యూస్ :** రైతన్న సంక్షేమం కోసం రైతు బాగుంటేనే దేశం బాగుంటుంది అనే విషయంలో ఎటువంటి సందేహం, ఎటువంటి అతిశయోక్తి లేదు అనేది వాస్తవం. అయితే రాష్ట్ర ప్రభుత్వం రైతు బాగుండాలనే ఉద్దేశంతో గత పోయిన సంవత్సరం డిసెంబర్ 6వ తేదీ నుంచి మండలంలోని అన్ని పంచాయతీల్లోను భూములకు సంబంధించి గ్రామ రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుంది. ఈ మేరకు ఆయా పంచాయతీల్లో జరుగుతున్న భూ రీ సర్వే సదస్సు కార్యక్రమాలు నేపథ్యంలో భూమి కలిగిన రైతన్నలు నుంచి విశేష స్పందన లభిస్తోంది.ఇందులో భాగంగానే గురువారం దుత్తలూరు మండలం కొత్తపేట గ్రామ సచివాలయం నందు స్థానిక తహశీల్దార్ యనమల నాగరాజు గ్రామ రెవెన్యూ సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండలంలోని భూ సమస్యలు పై గత పోయిన నెల నుంచి జరుగుతున్న గ్రామ రెవెన్యూ సదస్సుల్లో రైతులు పెద్ద ఎత్తున పాల్గొని వారి పొలాలకి సంబంధించిన సమస్యల్ని అర్జీల రూపంలో అందజేయడం జరుగుతుందని అన్నారు. అలాగే ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాలను మండలంలోని రైతులు చక్కగా సద్వినియోగం చేసుకుంటున్నారని అన్నారు. అనంతరం 3వ తేదీ బ్రహ్మేశ్వరం గ్రామ పంచాయతీ కార్యాలయం నందు గ్రామ రెవెన్యూ సదస్సు ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, సచివాలయం సిబ్బంది, రైతులు, గ్రామస్తులు మరియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### లక్ష రూపాయల సభ్యత్వం తీసుకున్న
## వాళ్లకు ధన్యవాదాలు

**కొవ్వూరు జనవరి 02 సూర్య న్యూస్ :** తెలుగుదేశం పార్టీ 1 లక్ష రూపాయలతో శాశ్వత సభ్యత్వం తీసుకున్న వాళ్ళకి ధన్యవాదాలు తెలియజేసిన శాసనసభ్యులు ముప్పిడి



వెంకటేశ్వరరావు ఈ సందర్భంగా మాట్లాడుతూ కొవ్వూరు అసెంబ్లీ నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ 1 లక్ష రూపాయలతో శాశ్వత సభ్యత్వాన్ని ఆంధ్ర షుగర్స్ సిఎండీ, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పెండ్యాల అచ్యుత రామయ్య , అర్బన్ బ్యాంక్ ప్రెసిడెంట్ మద్దిపట్ల శివరామ కృష్ణ , ద్విసభ్య కమిటీ సభ్యులు కంఠమణి రామకృష్ణ , సీనియర్ తెలుగుదేశం లీడర్ గొరిజాల వెంకట ప్రసాద్ , సూర్యదేవర రంజిత్ తీసుకున్నారని కొవ్వూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలియజేసిన తెలిపిన శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో కొవ్వూరు అసెంబ్లీ పరిదికి చెందిన కూటమి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు .

### రాఘవేంద్ర స్వామి దర్శించుకున్న
## అన్నదాన కమిటీ సభ్యులు

**పామిడి జనవరి 02 సూర్య న్యూస్ :** పట్టణంలో పెన్నా నది ఒడ్డున ఉన్నటువంటి షిరిడి సాయిబాబా దేవాలయము దగ్గర మాల ధరించిన స్వాములకు, అన్నదానం చేస్తున్నటువంటి



శిరిడి సాయి అయ్యప్ప అన్నదాన సేవ కమిటీ సభ్యులు గురువారం మంత్రాలయ రాఘవేంద్ర స్వామిని దర్శించుకున్నారు అనంతరం కమిటీ సభ్యులు మాట్లాడుతూ పామిడి పట్టణంలో ఉన్నటువంటి షిరిడి సాయిబాబా దేవాలయం నందు అన్నదాన కార్యక్రమం రాబోయే రోజుల్లో దిగ్విజయంగా జరగాలని రాఘవేంద్ర స్వామి ఆశీస్సులు తీసుకున్నాము ఏదేమైనా పామిడి పట్టణంలో మాల ధరించిన వారందరూ సుఖ సంతోషంగా ఉండాలని తెలియజేశారు అన్నదాన కమిటీ సభ్యులు ఉప్పర రామాంజనేయులు, కత్రిమల సుబ్బు, పోతులూరి ఆచారి,ఎదురూరు కిట్ట, చంద్ర ఆచారి, గోవర్ధన, కార్తీక్, చరణ్,తదితరులు పాల్గొన్నారు.

### జాతీయస్థాయి బాస్కెట్బాల్ పోటీలకు
## షేక్ ఆఫ్రిద్ భాష



**కర్నూలు డిసెంబర్ 02సూర్య న్యూస్ :** జనవరి నెల ఐదవ తేదీ నుంచి 12వ తేదీ వరకు గుజరాత్ రాష్ట్రంలోని భావనగర్ లో జరగబోయే 74వ సీనియర్ నేషనల్ బాస్కెట్బాల్ పోటీలలో పాల్గొని ఆంధ్రప్రదేశ్ జట్టుకి కర్నూలు క్రీడాకారుడు షేక్ అఫ్రీద్ ఎంపికైనట్టు జిల్లా బాస్కెట్బాల్ అసోసియేషన్ అధ్యక్షురాలు నీలిమ , కార్యదర్శి భానుప్రసాద్ తెలిపారు. గత డిసెంబర్ నెలలో పశ్చిమగోదావరి జిల్లా మార్టేరు గ్రామంలో ఏడవ తేదీ నుంచి 10వ తేదీ వరకు జరిగిన రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్ పోటీలలో అత్యంత క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించి రాష్ట్ర జట్టుకు ఎంపిక అవడం అనేది హర్షించదగ్గ విషయమని తెలిపారు కర్నూలు నుంచి సీనియర్ నేషనల్ బాస్కెట్బాల్ పోటీలకు ఎంపిక అవడం ఎంతో గర్వించదగ్గ విషయమని బాస్కెట్బాల్ ప్రతినిధులు తెలిపారు. క్రీడాకారుడు ప్రస్తుతం చిత్తూరులో జరుగుతున్న రాష్ట్ర జట్టు శిక్షణ శిబిరంలో ఉన్నట్లు తెలిపారు. ఎంపికైన క్రీడాకారున్ని అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ నాగభూషణం , వ్యాయామ ఉపాధ్యాయుడు ముస్తహీర్ ప్రత్యేకంగా అభినందించారు.

## ఏపిఎన్జీవో కేలండర్ ఆవిష్కరణ



**తాళ్ళపూడి జనవరి 02 సూర్య న్యూస్ :** గోపాలపురం తహసీల్దార్ అజయ్ ఏపిఎన్జీవో కేలండర్ ఆవిష్కరణ చేసారు ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పై పోరాటం చేస్తూ ఉండే ఈ సంఘం సభ్యులుగా చేరి పోరాటం చేయాలి అని అన్నారు.గోపాలపురం తాలూకా అధ్యక్షులు జోడాల వెంకట్ మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగులకు ఐఆర్, డి.ఏ లు ఇస్తూ పి.ఆర్. సి కమిషన్ వెంటనే రిపోర్ట్ ఇచ్చేలా కృషి చేయాలి అని అన్నారు వచ్చే నెల నుండి పోరాటం చేయుటకు సిద్ధంగా ఉన్నాం అని ప్రభుత్వం పై నమ్మకం ఉంది అని అన్నారు ఈ కార్యక్రమం లో ఉపాధ్యక్షులు హరీష్, తారక్,పాపారావు, సెక్రటరీ ఆశావల్లి, రమాదేవి, సువర్చల, విమెన్ వింగ్ చైర్మన్ లక్ష్మీ పాల్గొన్నారు .

## కొనసాగుతున్న కానిస్టేబుల్ అభ్యర్థులకు దేహదారుఢ్య పరీక్షలు

**3వ రోజు కానిస్టేబుల్ మెయిన్స్(ఫైనల్) పరీక్షకు 204 మంది ఎంపిక**

**కర్నూలు జనవరి 02సూర్య న్యూస్** పోలీసు నియామక ప్రక్రియలో భాగంగా ఉమ్మడి జిల్లా కు సంబంధించి కానిస్టేబుల్



ఉద్యోగాల ప్రాథమిక రాత పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు కర్నూలు APSP రెండవ బెటాలియన్‌లో 3వ రోజు దేహదారుడ్య పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి.ఈ దేహదారుడ్య సామర్థ్య పరీక్షలను కర్నూలు జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ దగ్గరుండి పర్యవేక్షించారు. 600 మంది అభ్యర్థులను పిలిచారు. 283మంది అభ్యర్దులు బయోమెట్రిక్ కు హజరయ్యారు. వీరికి సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ తర్వాత ఎత్తు, ఛాతి వంటి ఫిజికల్ మెజర్మెంట్ టెస్టులు నిర్వహించారు.అనంతరం వీరం



దరికీ ఫిజికల్ ఎఫిషియన్సీ టెస్ట్ లు 1600 మీటర్ల పరుగు,100 మీటర్ల పరుగు, లాంగ్ జంప్ పరీక్షలు నిర్వహించారు.1600 మీటర్ల పరుగు పరీక్షలో 224 మంది అభ్యర్థులు అర్హతసాధించారు.100 మీటర్ల పరుగు పరీక్షలో 165 మంది అభ్యర్థులు అర్హత సాధించారు. లాంగ్ జంప్‌లో 196 మంది అభ్యర్థులు అర్హత సాధించారు. కానిస్టేబుల్ మెయిన్స్(ఫైనల్) పరీక్షకు 3 వ రోజు 204 మంది అర్హత సాధించారు.ఏదైనా సమస్యల పై ఇతర కారణాలతో అప్పీలు చేసుకున్న అభ్యర్థులు



జనవరి 28 వ తేదీన హాజరు కాగలరని జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారితో పాటు హెూంగార్డు కమాండెంట్ సదరన్ రీజియన్ మహేష్ కుమార్, అడిషనల్ ఎస్పీ అడ్మిన్ జి. హుస్సేన్ పీరా, ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్,డిస్పీలు,సిఐలు, ఆర్ ఐలు, ఎస్సైలు, ఆర్ ఎస్సైలు,డిపిఓ కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

సూర్య

శుక్రవారం 03 జనవరి, 2025

## ఘనంగా మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్

# సంతాప సభ

**హిందూపురం జనవరి0 2సూర్య న్యూస్** : స్థానిక పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ శ్రీ సత్య సాయి జిల్లా డిసిసి అధ్యక్షులు యం.యచ్.



ఇనాయతుల్లా ,హిందూపురం అసెంబ్లీ కోఆర్డినేటర్ శ్రీ యం. ఇ కిఫాయతుల్లా ఆధ్వర్యంలో గురు వారం మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ సంతాప సభ ఘనంగా నిర్వహించడం జరిగింది. మన్మో హన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘన నివాళి అర్పించారు. మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ అమరహే అంటూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షులు ఇనాయతుల్లా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తరపున ప్రధాని పదవి అలంకరించి భారతదేశ ప్రజలకు సేవలు అందించిన ఘనత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కి దక్కిందని కొనియాడారు.ఆయన పదవీకాలంలో అనేక ఆర్థిక సంస్కరణలు ప్రవేశ పెట్టి దేశాభివృద్ధికి కృషి చేశారని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 5 న హాకీ బాలుర జూనియర్, సబ్ జూనియర్ ఎంపికలు

**పులివెందులలోనీ ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ అకాడమి నందు ఎంపికలు**

**అవకాశాన్ని క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలి**

**హాకీ కడప జిల్లా సెక్రటరీ ఎం.శేఖర్**

**పులివెందుల జనవరి 02 సూర్య న్యూస్:** వైఎస్ఆర్ కడప జిల్లా బాలుర జూనియర్ మరియు సబ్ జూనియర్ హాకీ జట్ల ఎంపికలు ఈ నెల 5 వ తేదిన పులివెందులలోని




వైఎస్ఆర్ ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ అకాడమీ నందు ఉదయం 9 గంటల నుండి జరుగునున్నట్లు హాకీ కడప జిల్లా సెక్రటరీ ఎం.శేఖర్ తెలిపారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ పులివెందులలో ఎంపికైన సబ్ జూనియర్ బాలుర జట్టు ఈ నెల జనవరి 17 వ తేది నుండి 19 వ తేది వరకు హాకీ ఆంధ్ర ప్రదేశ్ ఆధ్వర్యములో మదనపల్లిలో జరగే 14వ రాష్ట్ర స్థాయి బాలుర సబ్ జూనియర్ చాంపియన్షిప్ నందు పాల్గొంటారు అని అన్నారు. ఈ ఎంపిక హాజరు అయ్యే క్రీడాకారులు కచ్చితంగా 01-01-2009 వ తేది తరువాత జన్మించినవారై ఉండవలెనన్నారు. అదేవిధంగా జూనియర్ విభాగములో ఎంపికైన బాలుర జట్టు ఈ నెల 2వ వారములో కాకినాడలో జరగే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర స్థాయి జూనియర్ బాలుర చాంపియన్షిప్ నందు పాల్గొంటారు అని ఇందులో పాల్గొనే క్రీడాకారులు కచింతగా 01-01-2006 వ తేది తరువాత జన్మించినవారై ఉండవలెనన్నారు. ఈ ఎంపికలో పాల్గొనే జూనియర్ మరియు సబ్ జూనియర్ క్రీడాకారులు తమ వెంట ఆధార్ కార్డు మరియు బర్త్ సర్టిఫికేట్ లను తీసుకొని ఈ నెల 5 వ తేది ఉదయం 9:00 కి పులివెందుల పట్టణంలోని స్పోర్ట్స్ అకాడమీ నందు పులివెందుల హాకీ కోచ్ రవి కి రిపోర్ట్ చేయాలనీ ఆయన తెలిపారు. కావున క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## ఎమ్మెల్యే పాయంను మర్యాద పూర్వకంగా...

# కలిసిన అధికారులు


**మణుగూరు జనవరి 02 సూర్య న్యూస్:** మండల అభివృద్ధి అధికారి టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పంచాయితీరాజ్, రూరల్ డవలప్మెంట్ అధికారులు గురువారం ఎమ్మెల్యే



క్యాంపు కార్యాలయం (ప్రజా భవన్) లో పినపాక నియోజ కవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లును మర్యాద పూర్వ కంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా ఎమ్మెల్యే పాయంను మణుగూరు ఎంపీడీఓ శ్రీనివాసరావు శాలువాతో సత్కరించి స్వీట్లు తినిపించి నోరు తీపి చేశారు. అనంతరం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా సేవలు అందించి ప్రజల మన్నలను పొంది ఉత్తమ ఉద్యోగులుగా పేరు గడించాలని అధికారులకు సూచనలు చేశారు. నూతన సంవత్సరంలో పినపాక నియోజకవర్గంలోని సమస్యలు పరిష్కరించేందుకు పెద్దఎత్తున నిధులు మంజూరు చేయిస్తానని వాటిని ప్రజానీకానికి ఉపయోగపడే విధంగా మెరుగైన సేవలు అందించాలని అధికారులకు తెలిపారు.

## కనియంపాడులో గ్రామ రెవెన్యూ సదస్సు

**వరికుంటపాడు జనవరి 02సూర్య న్యూస్** వరికుంటపాడు మండల పరిధిలోని కనియంపాడు గ్రామం నందు గురువారము గ్రామ రెవెన్యూ సదస్సు నిర్వహించడం



జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా వరికుంటపాడు మండల తహశీల్దార్ హేమంత్ కుమార్ మాట్లాడుతూ, ఈరోజు నిర్వహించిన భూ రీ సర్వే సదస్సులో రైతులు, మరియు గ్రామస్తులు పాల్గొని పొలాలకి సంబంధించి అర్జీలు అందజేయడం జరిగిందని అన్నారు. అలాగే వచ్చిన అర్జీలను పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది, మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్, మండల ప్రదాన కార్యదర్శి పోలిబోయిన శ్రీకాంత్ యాదవ్, ముజ్జె లక్ష్మీ నారాయణ, రైతులు, గ్రామస్తులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీపీసీఎల్ ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం


**గురువారం సీఎం చంద్రబాబు అధ్యక్షతన సమావేశమైన కేబినెట్**

**రామాయపట్నం వద్ద బీపీసీఎల్ ఏర్పాటుకు అంగీకరించిన కేబినెట్...దాదాపు 6000 ఎకరాలు అందించేందుకు అంగీకారం**

**బీపీసీఎల్ కంపెనీని నెల్లూరు తెచ్చేందుకు ప్రత్యేక చొరవ చూపిన ఎంపీ....96 వేల కోట్లతో పెట్టుబడితో ఏర్పాటు కానున్న బీపీసీఎల్ కంపెనీ**

**దీని ద్వారా వేలాదిమంది ఉద్యోగ ఉపాధి అవకాశాలు...కేబినెట్ నిర్ణయంపై ఎంపీ వేమిరెడ్డి హర్షం.. సీఎంకు ప్రత్యేక కృతజ్ఞతలు**

**నెల్లూరు జనవరి 02 సూర్య న్యూస్** : జిల్లా లో రామాయపట్నం సమీపంలో భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్(బిపిసిఎల్) రిఫైనరీ అండ్ పెట్రో కెమికల్ కాంప్లెక్స్ కంపెనీ ఏర్పాటులో మరో కీలక ముందడుగు పడింది. ఇప్పటికే రామాయపట్నం కేంద్రంగా కంపెనీ ఏర్పాటు చేసేందుకు బీపీసీఎల్ యాజమాన్యం అంగీకరించగా.. గురువారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో జరిగిన కేబినెట్ దీనిపై సుధీర్ఘంగా చర్చించింది. నెల్లూరు జిల్లా రామయ్యపట్నంలో 6 వేల ఎకరాల్లో 96 వేల కోట్లతో బీపీసీఎల్ భారీ రిఫైనరీ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రామాయపట్నం పోర్టు సమీపంలో బీపీసీఎల్ రిఫైనరీ ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలపడంపై ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. బీపీసీఎల్ ఏర్పాటు కానుండటం జిల్లా ప్రజలకు ఎంతో గర్వకారణమని, పారిశ్రామికంగా జిల్లా ఎంతో అభివృద్ధి చెందుతుందని ఆయన తెలిపారు. తాను ఎంపీగా ప్రాతినిధ్యం వహిస్తున్న నెల్లూరు జిల్లాలో, తన హయాంలో ఇంత భారీ పరిశ్రమ ఏర్పాటు కావడం చాలా గర్వకారణంగా ఉందని చెప్పారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడుకి, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కి ఎంపీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బీపీసీఎల్ కంపెనీ జిల్లాలోని రామాయపట్నంలో ఏర్పాటు అయ్యేందుకు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్రెడ్డి ప్రత్యేక చొరవ చూపారు. ఢిల్లీ వెళ్లి కేంద్ర మంత్రులను కలిశాడు అలాగే రామాయపట్నం వద్ద




కంపెనీ ఏర్పాటుకు ఉన్న అనుకూలతలను వివరించడంలో సక్సెస్ అయ్యారు. సీఎం చంద్రబాబు ని కలిశారు. అలాగే బీపీసీఎల్ ప్రతినిధులతో ఢిల్లీలో చర్చించారు. ఇటు సీఎం చంద్రబాబు ఆశీసులు, అటు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చొరవతో నెల్లూరు జిల్లాకు బీపీసీఎల్ ప్లాంట్ను వేమిరెడ్డి ప్రభాకర్రెడ్డి సాధించారు. జిల్లా అభివృద్ధికి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారు. ఇప్పటికే ప్రధానమంత్రి నరేంద్ర మోడీని కలిసిన ఎంపీ వేమిరెడ్డి జిల్లాకు కావాల్సిన నిధులు, ప్రాజెక్టులు సాధిస్తూ ముందుకు దూసుకెళ్తున్నారు. ఏళ్లుగా పెండింగ్లో ఉన్న పలు అంశాలకు ఆయన పరిష్కారం చూపారు. జిల్లా వైద్య కళాశాలలో పీజీ సీట్లు సాధించడం మొదలు... ఈఎస్ఐసీ హాస్పిటల్కు స్థల పరిశీలన, బిట్రగుంట రైల్వే, పాటూరు చేనేత క్లస్టర్కు నిధుల మంజూరు చేయించం, మిథాని పై కేంద్రమంత్రి రాజ్నాథ్సింగ్ను కలవడం వంటి వివిధ కార్యక్రమాలతో ఆయన.. జిల్లా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారు. వివిధ వివిధ ప్రాజెక్టులు జిల్లాకు తెచ్చేందుకు నిరంతరం పని చేస్తున్నారు. ప్రజాసేవే పరమార్ధంగా రాజకీయాల్లో కొత్త ఒరవడి తెస్తున్నారు. ప్రస్తుతం రామాయపట్నం కేంద్రంగా 96 వేల కోట్లతో బీపీసీఎల్ ఏర్పాటుతో పారిశ్రామికంగా, ఉద్యోగ ఉపాధి అవకాశాల పరంగా సమూల మార్పులు రానున్నాయి. బీపీసీఎల్తో దాదాపు 15 అనుబంధ పరిశ్రమలు ఏర్పాటు కానుండటంతో ప్రత్యక్ష్యంగా పరోక్షంగా వేలాది మందికి ఉపాధి లభించనుంది. పరిశ్రమ నిర్మాణ సమయంలోనే దాదాపు 1 లక్ష మందికి ఉపాధి లభించనుండటం సాధారణ విషయం కాదు. జిల్లా సమగ్రాభివృద్ధిలో బీపీసీఎల్ ప్లాంట్ ఒక మైలు రాయిగా నిలిచిపోనుందని ఎంపీ వేమిరెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

## భవన నిర్మాణం కొరకు శ్రీపతి చిన్నబాలుడు

# 10,116 రూపాయలు విరాళం


**పులివెందుల జనవరి 02 సూర్య న్యూస్:** పట్టణం లో స్నేహిత అమృత హస్తం సేవాసమితి నిర్మిస్తున్న నూతన భవన నిర్మాణం కొరకు రియల్ ఎస్టేట్ వ్యాపారి శ్రీపతి చిన్న బాలుడు



10,116 విరాళం మొత్తాన్ని శిల్పారామం లో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకల కార్యక్రమం లో ఆయన కుమారుడు చక్రవర్తి మరియు శిల్పారామం పరిపాలన అధికారి సుధాకర్ ల చేతులమీదుగా విరాళం మొత్తాన్ని స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు కి అందజేశారు. ఈ సందర్భంగా చక్రవర్తి మాట్లాడుతూ ప్రజాశ్రేయస్సు కొరకై నిరంతరం, అహర్నిశలు కృషి చేస్తున్న స్నేహిత అమృత హస్తం సేవాసమితి బృందం సేవలు వెల కట్టలేనివి అని వారి సేవలు విస్తృత కోసం భవనం అవసరం తప్పనిసరి కావున మా వంతు బాధ్యత గా ఈ విరాళం అందజేశామని, భవిష్యత్ లో మరింత సహాయ సహకారాలు అందజేస్తామని అన్నారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ పుట్టినరోజులు, వేడుకలు, జ్ఞాపకార్థాలు ఇలా సందర్భం ఏదైనా, విరాళం ఎంతైనా భవన నిర్మాణం లో భాగస్వాములు అవ్వవచ్చు అని, 20 వేల రూపాయలు లేదా ఆపై విరాళం అందజేసిన వారి పేర్లు శాశ్వత శిలా ఫలకాల పై ముద్రించబడును అని, కావున ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యత గా సమాజ శ్రేయస్సు కొరకు తమవంతు విరాళం అందజేయడం ఎంతైనా అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా విరాళం అందజేసిన చిన్న బాలుడు కుటుంబానికి కృతజ్ఞత అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమం లో ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం సభ్యులు రామాంజనేయులు, శ్రీ రాజా కళా నిలయం డాన్స్ మాస్టర్ రాజా, సేవాసమితి సభ్యులు బండారు రాజు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సమస్యలకు రెవిన్యూ సదస్సులతో పరిష్కారం

**హొలగుంద జనవరి 02 సూర్య న్యూస్** రైతులకు నెలకొన్న సమస్యలను చక్కగా పరిష్కరించుకోవడం కోసమే రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేయడం జరిగిందని



తహసిల్దారు కే సతీష్ అన్నారు ఈ సందర్భంగా గురువారం ఆయన మం డలంలోని ముద్దటమాగి గ్రామంలో వీఆర్వో సురాంజనేయులు ఆధ్వర్యం లో ఏర్పాటుచేసిన రెవెన్యూ సదస్సులో వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఇందులో భాగంగా గ్రామంలోని రైతులకు నెలకొన్న భూ సమస్యలైన వన్ బి అడంగల్ మార్పు చేర్పులు, మరియు ఇతర సమస్యల పట్ల గ్రామంలోని రైతులు రెవెన్యూ సదస్సు ద్వారా 13 వినతులను అందించారు. వాటిని పరిశీలించి రైతులకు నెలకొన్న సమస్యలను సత్వరమే పరిష్కరిస్తామని తహసిల్దారు సతీష్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతులు ,ప్రజలు, సచివాలయం సిబ్బంది,సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

## యు టి ఎఫ్ సంఘం...

# క్యాలెండర్ డైరీ ఆవిష్కరణ



**గోరంట్ల జనవరి 02 సూర్య న్యూస్** మండల కేంద్రంలో గురువారం యుటిఎఫ్ సంఘం క్యాలెండర్ డైరీలను ఉపాధ్యాయులు,విద్యాశాఖ అధికారులు ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా సంఘ భాధ్యులు మాట్లాడుతూ విద్యా రంగం మరియు ఉద్యోగ ఉపాధ్యాయులకు నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరారు. అదేవిధంగా ఎన్నికల మేనిఫెస్టో లో ఇచ్చిన హామీ ప్రకారం 117 జీవో వెంటనే రద్దు చేయాలని కోరారు. ఉద్యోగులు ఎంతగానో ఎదురు చూస్తున్న ఐ ర్ ను సంక్రాంతి కి ప్రకటించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు జాన్ రెడ్డెప్ప,గోపాల్ మండల గౌరవాధ్యక్షులు కృష్ణమూర్తి, మండల అధ్యక్షులు మురళి , ప్రధాన కార్యదర్శి రామాంజినేయులు, కిష్టప్ప, రామకృష్ణ, కృష్ణ ప్రసాద్, నరసింహులు, వెంకటరాముడు, విక్రమ్, వేణుగోపాల్, రామచంద్ర మరియు తదితరులు పాల్గొన్నారు.

## శరవేగంగా సాగుతున్న సిసి రోడ్డు పనులు

**చిలమత్తూరు (రూరల్), జనవరి 02 సూర్య న్యూస్** : హిందూపురం శాసన సభ్యులు నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు ఆదేపల్లి, దాదిరెడ్డిపల్లి గ్రామాలలో సిసి రోడ్లు






నిర్మాణం చురుకుగా సాగుతున్నం దున గ్రామ ప్రజలు జడ్పిటిసి అనూష మరియు జడ్పీటీసీ మామ నాగరాజు యాదవ్ ల పై సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు సీసీ రోడ్ల నాణ్యతలో ఎలాంటి అవకతవకలు జరగకుండా నాగరాజ్ యాదవ్, నాగరాజ్ స్వామి, పరివేక్షణలో సిసి రోడ్ల పనులు జరుగుతున్నాయి.ఈ సందర్భంగా టీడీపీ నాయకుడు నాగరాజు యాదవ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేసిన వాగ్దానాలను అంచెలు అంచెలుగా అమలుచేస్తు ప్రజలకి ఇచ్చిన మాట ప్రకారం రోడ్డు పనులు నిర్విఘ్నంగా ముందుకు తీసుకుపోవడానికి ఎల్లవేళలా మమ్మల్ని ప్రోత్సహిస్తున్న నందమూరి బాలకృష్ణ కి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపినాయకులు నాగరాజుయాదవ్, ఎంపీటీసీ భర్త నాగరాజుస్వామి, వార్డు మెంబర్ ముద్దన్న తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల యాజమాన్య కమిటీలకు శిక్షణ మరియు మండల....

# విద్యాశాఖాధికారులకు సన్మానం

**తాళ్లపూడి జనవరి02 సూర్య న్యూస్** : పాఠశాల యాజమాన్య కమిటీల వారికి గురువారం వేగేశ్వరపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాల యందు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించి నట్లు మండల విద్యాశాఖాధికారిణి సిహెచ్ బాలామణి తెలిపారు.ఈ కార్యక్రమం లో కమిటీ బాధ్యతలు,పర్యావరణ పరిరక్షణ, మధ్యాహ్న భోజన పధకం, పాఠశాల అభివృద్ధి ప్రణాళిక,పాఠశాల సామాజిక తనిఖీ, ప్రజల భాగస్వామ్యం, సమకాలీన సమస్యలు, పరిష్కా రాలు మొదలైన అంశాలపై శిక్షణ జరిగింది. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్స్ గా జె పాపారావు, డి రాము,జి.సతీష్లు వ్యవహరించారు మండల విద్యాశాఖాధికారి 2 నెహ్రూజి, మలకపల్లి, తాళ్లపూడి పాఠశాలల సముదాయాల చైర్మన్లు సిహెచ్ సుబ్బలక్ష్మి, కె శ్రీవాసవి పాఠశాలల క







మిటీ సభ్యులు,ప్రధానోపాధ్యాయులు ఉన్నారు మరియు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని తాళ్లపూడి మండల విద్యాధికారులు 1 మరియు 2 వారికి మండల ఉపాధ్యాయులు శుభాకంక్షలు తెలిపి సన్మానించారు.ఈ కార్యక్రమంలో తాళ్లపూడి, మలకపల్లి పాఠశాలల సముదాయాల చైర్మన్లు సుబ్బలక్ష్మి,శ్రీవాసవివారికి కూడా ఉపాధ్యాయులు సన్మానించారు.

# ప్రజాపథంలో "కర్తం" లో భాగంగా ఈరోజు

**నెల్లూరు జనవరి 02 సూర్య న్యూస్ :** 14వ వార్డ్ సచివాలయాన్ని సందర్శించిన కర్తం..రాష్ట్ర పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ



ఆదేశాల మేరకు 14 డివిజన్ సచివాలయం సందర్శించిన డివిజన్ కార్పొరేటర్ కర్తం ప్రతాప్ రెడ్డి సచివాలయ సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, పలు సూచనలు ఇచ్చారు .క్యాస్ట్ ఇన్కమ్, డెత్,బర్త్, ఫ్యామిలీ మెంబర్స్ సర్టిఫికెట్ల కొరకు సచివాలయానికి వచ్చే వారికి సత్వరమే సర్టిఫికెట్స్ మంజూరు చేయడానికి కృషి చేయాలని, ఆధార్ సేవల నిమిత్తమై వచ్చే వారికి సకాలంలో సమస్య పరిష్కారం చేయాలని ఎడ్యుకేషన్ డేటా సెక్రటరీలకు సూచించారు.రహదారికి అడ్డంగా ఉన్న రబ్బీసు, కంకర తీయించాలని టౌన్ ప్లానింగ్ సిబ్బందికి తెలిపారు. ఎమినిటీ సెక్రటరీలతో మాట్లాడుతూ రోడ్లపై ప్యాచ్ వర్క్ పనులు ప్రారంభమవుతాయని, వాటిని దగ్గరుండి జాగ్రత్తగా చేయించమని పలు సూచనలు చేశారు.సచివాలయంలో కంప్యూటర్లు అపహరణకు గురైన కారణంగా, కంప్యూటర్ ఆధారిత పనులు చేసుకోవడానికి అసౌకర్యంగా ఉందని సిబ్బంది తెలియజేయగా, అడిషనల్ కమిషనర్ తో " కర్తం మాట్లాడి,కంప్యూటర్లని అందజేయాలని కోరారు. సచివాలయ సిబ్బంది ఆఫీస్ అవర్స్ లో సచివాలయానికి, సేవల కొరకు వచ్చే ప్రజలకు అందుబాటులో ఉండాలని ఈ సందర్భంగా సెక్రటరీ లకు " కర్తం "తెలియ జేసారు.

### ఎంపీపీ దాసరి సునీత కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన

# సీసీలు అని మెటర్లు బృందం



**బుక్కరాయసముద్రం జనవరి 02 సూర్య న్యూస్:** 2025 నూతన ఆంగ్ల సంవత్సరం ప్రారంభాన్ని పురస్కరించుకొని మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలోని ఎంపీపీ చాంబర్ నందు కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మహిళా సంఘం సీసీలు అని అనిమెటర్లు ఈ కార్యక్రమంలో బుల్లె నారాయణస్వామి, సీసీలు అని మె టర్లు పాల్గొన్నారు.

### సీఐ కరుణాకర్ కి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపిన

# ఎమ్మార్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బండారు చంద్ర



**బుక్కరాయసముద్రం జనవరి02 సూర్య న్యూస్ :** బండారు చంద్రశేఖర్ ఎమ్మార్పీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నాయకత్వంలో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియ జేస్తూ బుక్కరాయ సముద్రం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో సి.ఐ కరుణాకర్ ని గజమాలతో సత్కరించడం జరిగింది, ఈ కార్యక్రమంలో నరసింహులు మండల అధ్యక్షులు, కిరణ్ ఉపాధ్యక్షులు, నాగేంద్ర, చిన్న కుల్లాయప్ప తదితరులు పాల్గొన్నారు.

### ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు,

# ఎల్.ఓ.సిలు అందజేత


**మైలవరం నియోజకవర్గానికి తాజాగా రూ.34.92 లక్షల సిఎంఆర్ఎఫ్**

**చెక్కులు, రూ.9.30 లక్షల ఎల్.ఓ.సిలు మంజూరు**

**లబ్ధిదారులకు చెక్కులను, ఎల్.ఓ.సీలను, సీఎం సందేశ పత్రాన్ని**

**అందజేసిన శాసనసభ్యులు కృష్ణప్రసాదు**

**ఎన్టీఆర్ బ్యూరో జనవరి 02 సూర్య న్యూస్** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గంలో 56 మందికి ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) నుంచి రూ. 34.92 లక్షల ఆర్థిక



సాయం మంజూరైంది. మరో 5 గురికి లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్.ఓ.సి) కింద రూ. 9.30 లక్షలు మంజూరయ్యాయి. మైలవరంలోని శాసనసభ్యుని వారి కార్యాలయం మరియు, విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని శాసనసభ్యుని వారి కార్యాలయంలో మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు ఈ సాయాన్ని చెక్కులు, ఎల్.ఓ.సిల రూపంలో లబ్ధిదారులకు అందజేశారు. వీటితోపాటు సీఎం చంద్రబాబు సందేశ పత్రాలను కూడా లబ్ధిదారులకు అందజేశారు. లబ్ధిదారులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితి కోలుకున్న విధానం గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ అందరూ బాగానే ఉన్నారని, ప్రస్తుతం అందిస్తున్న సాయంతో తమకు మరింత భరోసా కల్పించినట్లు అవుతుందన్నారు. కూటమి ప్రభుత్వానికి, సీఎం చంద్రబాబు కి, ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు కృష్ణప్రసాదు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో సీఎం చంద్రబాబునాయుడు సారథ్యంలో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి అనతికాలంలోనే సాయం మంజూరు అవుతుందన్నారు. అనారోగ్యానికి గురి ఆసుపత్రులలో చికిత్సలు చేయించుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి ఆర్థిక సాయం మంజూరు చేస్తున్నట్లు వెల్లడించారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని వారికి సూచించారు. రెడ్డిగూడెం మండలంలో 10 మందికి రూ. 4.63 లక్షలు, మైలవరం మండలంలో 13 మందికి రూ. 10.47లక్షలు, జి.కొండూరు మండలంలో 17 మందికి రూ. 7.84 లక్షలు, కొండపల్లి మున్సిపాలిటీలో 5 గురికి రూ. 2.80 లక్షలు, ఇబ్రహీంపట్నం మండలంలో 6 గురికి రూ. 6.88 లక్షలు, విజయవాడ రూరల్ మండలంలో 5 గురికి రూ. 2.28 లక్షలు సీఎంఆర్ఎఫ్ నుంచి మంజూరయ్యాయి. నియోజకవర్గంలో ఎల్.ఓ.సి నుంచి 5 గురికి రూ. 9.30.లక్షలు మంజూరయ్యాయి. ఈ కార్యక్రమాల్లో ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామంలోని సమస్యల పరిష్కారం కోసమే గ్రామసభల ఏర్పాటు

**- సర్పంచ్ చలువాది రంగమ్మ, పంచాయతీ సెక్రటరీ రాజశేఖర్ గౌడ్**

**హొళగుంద జనవరి 02 సూర్య న్యూస్:**




గ్రామంలో నెలకొన్న వివిధ కాలనీల సమస్యలను సత్వరమే పరిష్కరించుకోవడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా గ్రామసభలను ఏర్పాటు చేస్తుందని హొలగుంద మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ చలువాది రంగమ్మ పంచాయతీ సెక్రటరీ రాజశేఖర్ గౌడ్లు అన్నారు. ఈ సందర్భంగా స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సభ కార్యక్రమాన్ని వారు ఏర్పాటు చేశారు. ఇందులో ముఖ్యంగా గత గ్రామసభలో ప్రజల నుండి వచ్చిన వినతులను ఇప్పటికే కొన్ని వాటిని పరిష్కరించామని ఇందులో భాగంగానే ఈ బీసీ కాలనీ బీసీ కాలనీ దిడ్డీ కాలనీలలో సిసి రోడ్లు డ్రైనేజీలు లేని కారణంగా వచ్చిన వినతులకు స్పందించి అక్కడ వార్డు మెంబర్లతో సిసి రోడ్లు డ్రైనేజీలను నిర్మిస్తున్నట్లు




ఆయన పేర్కొన్నారు అలాగే స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద గల ఫిల్టర్ గడ్ నుండి కస్తూరిబా గాంధీ గురుకుల పాఠశాల వరకు వేసిన తాగునీటి పైపులైను ను మరింత పెద్ద పైపులను వేసి వాటికి మరమ్మతులు చేపట్టాలని మరియు వివిధ కాలనీలో తాగునీటి ఇబ్బందులు తలెత్తుతున్నాయని అందులో ముఖ్యంగా బేడ బుడగ జంగం కాలనీకి తాగునీటి వసతిని కల్పించాలని బుడగజంగాల సంఘం నాయకుడు రామాంజిని తదితరులు వినతిపత్రాన్ని అందించారన్నారు. అలాగే గ్రామంలో మరిన్ని సమస్యలపై వచ్చిన వినతులను పరిశీలించి వాటిని పరిష్కార దిశగా అడుగులు వేస్తామని పంచాయతీ సెక్రటరీ రాజశేఖర్ గౌడ్ అన్నారు. అదేవిధంగా కూటమి ప్రభుత్వంలో భాగంగా బిజెపి నాయకులు ఏ ఈ ఎన్



ప్రసాద్, నేషనల్ కౌన్సిల్ మెంబర్ చిదానందలు ప్రభుత్వం గ్రామ సభలను ఎంతో వినూత్నంగా ప్రవేశపెట్టిందని అయితే స్థానిక గ్రామసభలలో పంచాయతీ సెక్రటరీ తప్ప ఏ ఇతర శాఖకు సంబంధించిన అధికారి కూడా రావటం లేదని, అధికారులు రాకపోతే సమస్యలు ఎలా పరిష్కారం అవుతాయని అందుకే రానున్న గ్రామసభకు ప్రతి ఒక్క శాఖ అధికారి కూడా హాజరుకావాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు చిన్న మల్లయ్య, మల్లప్ప, శశి శేఖర్,హమీద్, తెదేపా కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య, గ్రామస్తులు, యువత, బిజెపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామసభలతో సమస్యల పరిష్కారం




**ప్యాపిలి జనవరి 02 సూర్య న్యూస్ :** గ్రామసభలతోనే సమస్యల పరిష్కారమని సర్పంచ్ చెవిటి లక్ష్మీదేవి, గ్రామ పంచాయితీ కార్యదర్శి శివకుమార్ గౌడ్ అన్నారు. గురువారం గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన గ్రామ సభలో వారు మాట్లాడుతూ ప్యాపిలి గ్రామంలో ఏమైనా సమస్యలు ఉంటే ప్రజలు తమ దృష్టికి తీసుకురావాలని గ్రామ ప్రజలను కోరారు. సకాలంలో ఇంటి , కొళాయి పన్నులు కట్టి గ్రామ పంచాయతీ అభివృద్ధికి సహకరించాలని వారు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీవో వెంకటరమణ, ఆరోగ్య విద్యాబోధకుడు ఎల్ .రాఘవేంద్ర గౌడ్, ఏఎస్సై వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### సీసీ రోడ్ల నిర్మాణంతో...

# కాలనీలకు కొత్త శోభ

**- వార్డు సభ్యులు సుభాన్**

**హొళగుంద జనవరి 02 సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని స్థానిక ఈ బీసీ కాలనీలో సిసి రోడ్లు నిర్మాణం చేపట్టడం వల్ల కాలనీలకు కొత్త శోభ నెలకొన్నదని వార్డు సభ్యులు



సుభాన్ అన్నారు. ఈ సందర్భంగా గురువారం ఈ బీసీ కాలనీలోని స్థానిక సిద్దేశ్వర స్వామి దేవాలయం ఎదురుగా ఉన్న వీధుల నుండి అడ్డ రహదారులకు సిసి రోడ్లను పూర్తిగా నిర్మించి ఆ కాలనీకు నూతన శోభతో పాటు కాలనీవాసులు సైతం తమ కాలనీలలో సిసి రోడ్లు నిర్మాణం కావడం ఎంతో సంతోషించదగ్గ విషయమని అన్నారు. అలాగే సిసి రోడ్డు నిర్మాణ సమయంలో పంచాయతీ సెక్రటరీ రాజశేఖర్ గౌడ్, వెల్ఫేర్ అసిస్టెంట్ దుర్గాభవాని,ఎంపీపీ తనయుడు ఈసా, వార్డు సభ్యులు హమీద్, అబ్దుల్ రెహమాన్, ఎస్ డి పి ఐ నాయకులు సైపుల్ల,ఫాజిల్, జనసేన వరాల వీరేష్, తదితరులు పనుల నాణ్యతను పరిశీలించారు. అనంతరం కాలనీ వాసులు మంగయ్య, పట్న శెట్టి రాజా, బసవ, ఆర్ఎంపీ డాక్టర్ సంజీవ్, విశ్రాంత ఉద్యోగి ఆంజనేయులు, ఈరమ్మ, ల్యాబ్ గిరి, రాజన్న, కే సురేష్, తదితరులు వార్డు సభ్యులు సుభాన్ కు కృతజ్ఞతలు తెలిపారు.

### ఎంపీడీఓ వీర రాజు కు వినతి పత్రం

# అందజేసిన వెంకట నాగిరెడ్డి





**యాడికి జనవరి 02 సూర్య న్యూస్** మండలంలోని తూట్రాళ్లపల్లె గ్రామానికి చెందిన వెంకట నాగిరెడ్డి తన ఇంటికి వెళ్లే దారిలో ఎద్దుల బండిని అడ్డంపెట్టి ట్రాక్టరు వెళ్లకుండా చేస్తున్నారని గురువారం ఎం.పీ.డీ.వో వీర రాజు కు ఫిర్యాదు చేయడం జరిగింది. వివరాల్లోకి వెళితే మండలంలోని తూట్రాళ్లపల్లి గ్రామంలో నివసిస్తున్న వి వెంకట నాగిరెడ్డి కి ట్రాక్టర్ ను ఇంటికి తీసుకువెళ్లే రస్తాలో జి ఆదిరెడ్డి మరియు జి లక్ష్మిరెడ్డి అనే వ్యక్తులు ఎద్దుల బండిని ఎప్పటినుండో ఉన్న రస్తా మీద ఉంచి ట్రాక్టర్ను వెళ్లకుండా చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. ఇంతకు మునుపు ఈ సమస్య మీద కోర్టు ఆర్డర్ ఉన్నప్పటికీ వారు మళ్లీ ఇదేవిధంగా రాళ్లను ఎద్దుల బండిని అడ్డం పెడుతున్నారని దీనివల్ల దారిలో వెళ్లే మిగతా వారికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని అర్జీలో రాసుకోచ్చారు. ఇంతకుముపు మూడుసార్లు ఇదేవిధంగా అర్జీలు ఇచ్చిన ఎటువంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు. కావున పరిస్థితిని పరిశీలించి దారిలో అడ్డుగా ఉంచిన బండరాళ్లు ,ఎద్దుల బండిని తొలగించేలా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ గురువారం యాడికి ఎంపీడీవో వీర రాజు కి అర్జీ ఇవ్వడం జరిగిందని బాధితుడు విలేకరులకు తెలియజేశారు.

### అనారోగ్యంతో మృతి చెందిన దివ్యాంగుని కుటుంబానికి

# ఆర్థిక సాయం : సువర్ణ రాజు



**గోపాలపురం జనవరి 02 సూర్య న్యూస్** గోపాలపురం మండలం దొండపూడి పంచాయతీ సాగిపడు గ్రామంలో అనారోగ్యంతో ఇటీవల మృతి చెందిన కుక్కపవన్ కుటుంబ సభ్యులను జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గారి సిద్ధాంతాలకు అనుగుణంగా ఆపదలో ఉన్న అభాగ్యులను ఆదుకోవడమే లక్ష్యంగా ఈరోజు గోపాలపురం నియోజవర్గ ఇన్చార్జ్ శ్రీ దొడ్డిగర్ల సువర్ణ రాజు పరామర్శించి పదివేల ఆర్థిక సహాయం మరియు 25 కేజీల బియ్యం ప్యాకెట్టు అందించారు, ఈ కార్యక్రమంలో దొండపూడి గ్రామ అధ్యక్షులు షేక్ హుస్సేన్ గారు, మద్దాల కాశీ విశ్వనాథ సన్నారిగారు, పులి సత్యనారాయణ, కడియం శ్రీనివాస్, గుదే సత్యనారాయణ, అంకొలుమోహన్, జుత్తుక పార్థసారథి, యడ్లపల్లి పోసిబాబు, పులి రాంబాబు మిగిలిన జనసేన కార్యకర్తల సహకారంతో వారి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించడం జరిగింది.

# సకల సదుపాయాలతో పేదల సొంత ఇంటి కల నెరవేర్చడమే మా లక్ష్యం

**ఆ లక్ష్యాన్ని సాకారం చేసేందుకు అహర్నిశలు కృషి చేస్తున్న కమిషనర్ సూర్య తేజ అభినందనీయులు**

**నెల్లూరు జనవరి 02 సూర్య న్యూస్ :** టిడ్కో ఇళ్ల సముదాయం వద్ద రిపీటెడ్ గా క్రిమినల్ యాక్టివిటీ చేస్తున్న వారి వివరాలు అందించండి ఎస్పీ తో,టిడ్కో చైర్మన్ అజయ్ తో చర్చించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం అని జనసేన నాయకుడు కిషోర్ అన్నారు గురువారం నెల్లూరులోని టిట్కో గృహాలను ఆయన కమిషనర్ సూర్య తేజ తో కలిసి పరిశీలించారు.టిడ్కో హౌసెస్ లో సత్వరమే చేరే వారికి అవసరమైన సౌకర్యాలు అన్ని కనిపించండి అధికారుల తో మునిసిపల్ కమిషనర్ సూర్యతేజ అదేశాలు జారీ చేశారు.టిడ్కో ఇళ్ల వద్ద ఏ సమస్య ఉన్న జనసేన పార్టీ కార్యాలయాన్ని కానీ దగ్గరలో ఉన్న జనసైనికులు గాని సంప్రదించండి... పేదలపై కక్ష కట్టి వారి సొంతింటి కలలను తుంగలో తొక్కిన వైఎస్ఆర్సిపి చర్యలను సరిదిద్దుతూ ఏపి టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్,మున్సిపల్ శాఖ మాత్యులు పొంగూరు నారాయణ కమిషనర్ సూర్య తేజ ఇతర అధికారుల చొరవతో పేదలు ఇంట్లో చేర్పించే ప్రయత్నాలు ముమ్మరం చేశారు. రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి నిధులు కేటాయించుకొని ప్రతి ఇంటికి కూడా అవసరమైన మౌలిక వసతులు ఏర్పాటు చేయడమే కాక వారి రక్షణ కూడా చర్యలు తీసుకుంటున్నారు.



అధికారికంగా సచివాలయం ఏర్పాటు చేసే వరకు ఏపీ టిడ్కో ఇళ్ల దగ్గర కార్యాలయం ఏర్పాటు చేసి అధికారులు అందుబాటులో ఉండేటట్లు ప్రారంబించనున్నారు. అసాంఘిక కార్యక్రమాలు అరికట్టేందుకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడమే కాక అక్కడక్కడా నిఘా కెమెరాలు ఉన్నాయని బోర్డులతోపాటు చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి వారికి రక్షణ కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.కరెంటు కనెక్షన్ మీటర్ బిగించకుండా గృహస్థలకు బిల్లు చెల్లించమని ఒత్తిడి తీసుకురావడం వంటి అనేక సమస్యలను తెలుసుకుని ఏపి టిడ్కో చైర్మన్ వేములు



పాటి అజయ్ దృష్టికి తెచ్చి పరిష్కరిస్తామని జనసేన నాయకులు హామీ ఇచ్చారు...ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా నాయకులు నూనె మల్లికార్జున యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సుందర రామిరెడ్డి,జిల్లా సంయుక్త కార్యదర్శి ప్రశాంత్ గౌడ్,గుర్రం కిషోర్,పవన్ యాదవ్, బాలు, పవన్, హాజరత్, యాసిన్, అకీబ్, ఆబీద్, ఫిరోజ్, హుజైఫా,తో పాటు తదితర జనసేన నాయకులు పాల్గొనడం జరిగింది.

సూర్య

శుక్రవారం 03 జనవరి, 2025

జనవరి 5న విశ్వహిందూ పరిషత్ నిర్వహిస్తున్న

# హైందవ శంకరామం సభ

**గన్నవరం జనవరి 02 సూర్య న్యూస్** హిందూ దేవాలయాలకు స్వయం ప్రతిపత్తి దేవాలయాల సంరక్షణ డిమాండ్ జనవరి 5 విశ్వ హిందు పరిషత్ ఆధ్వర్యంలో



నిర్వహించుచున్న హైందవ శంకరామం సభను జయప్రదం చేయాలని గన్నవరం శాసనసభ్యులు ప్రభుత్వ విప్ యార్లగడ్డవెంకట్రావు పిలుపునిచ్చారు.కేసరిపల్లిలో జరగనున్న హైందవ శంకరామం సభను ఏర్పాటులను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆందోని ఎమ్మెల్యే పార్ధసారథి అభినందించారు.గత 15 రోజులుగా పార్ధసారథి ఇక్కడే ఉండి ఏర్పాట్లు బ్రహ్మాండంగా చేశారని అన్నారు.స్థానిక ఎమ్మెల్యే గా తన వంతు సహకారం అందిస్తున్నట్లు చెప్పారు.

హొలగుంద నుండి ఆదోని వరకు ప్రధాన రహదారికి

# రోడ్డు సౌకర్యము కల్పించండి

**హెబ్బటం గ్రామం నుండి ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు ఒక్క రోజు పాదయాత్రను జయప్రదం చేయండి - ఆలూరు కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ చిప్పగిరి లక్ష్మీనారాయణ**

**హొళగుంద జనవరి 02 సూర్య న్యూస్:** హొలగుంద నుండి ఆదోని వరకు రోడ్డు సౌకర్యము కల్పించాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తలపెట్టిన





పాదయాత్ర కరపత్రాలను గురువారం ఆలూరు నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ చిప్పగిరి లక్ష్మీనారాయణ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, వామపక్షాలు, ప్రజాసంఘాల నాయకులు కలిసి విడుదల చేశారు.ఈ సందర్భంగా చిప్పగిరి లక్ష్మీనారాయణ మీడియాతో మాట్లాడుతూ జిల్లాలోనే అత్యంత వెనుకబడ్డ ప్రాంతం హొళగుంద అని,విద్య, వైద్యం, అక్షరాస్యత, త్రాగునీరు ఇంకా అనేక రంగాలలో వెనుకబడి ఉందని,మండలంలో ప్రధాన సమస్య హొలగుంద నుండి ఆదోని మరియు హొలగుంద నుండి ఆలూరు వెళ్ళే రహదారులు అద్వానంగా ఉన్నాయని వారన్నారు.ఈ రోడ్ల గుండా ప్రయాణించాలంటే ప్రయాణికులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని ప్రయాణం చేయాల్సిన పరిస్థితి నెలకొందన్నారు.ఏదైనా ప్రమాదం జరిగితే అంబులెన్స్ రాని దౌర్భాగ్య పరిస్థితి నెలకొందని,కావున హొలగుంద నుండి ఆదోని వరకు రోడ్డు సౌకర్యము కల్పించాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ, సిపిఐ, సిపిఎం, ఎమ్మార్పీఎస్, బీఎస్పీ మరియు విద్యార్థి, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 6వతేదీ (సోమవారం) ఉదయం 9 గంటలకు హెబ్బటం గ్రామం నుంచి చేపట్టనున్న పాదయాత్ర ప్రారంభం అవుతుందనీ, ఈ కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని అలాగే మండల సమస్యలను ఆర్డీఓకు తెలిపేందుకై ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ హొలగుంద మండల అధ్యక్షులు అమానుల్లా,ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షులు లింగంపల్లి రామాంజనేయులు,చిప్పగిరి మండల అధ్యక్షులు దేగులపాడు మంజునాథ్, సిపిఐ జిల్లా కార్యదర్శి హనుమంతు,కృష్ణ,సిపిఎం హొలగుంద మండల కార్యదర్శి వెంకటేష్, ఎమ్మార్పీఎస్ పత్తికొండ డివిజన్ అధ్యక్షులు గూల్యం యల్లప్ప మాదిగ,ఆదోని డివిజన్ అధ్యక్షులు వెంకటేష్ మాదిగ,ఆలూరు తాలుకా అధ్యక్షులు కత్తి రామాంజనేయులు మాదిగ, నవ్యాంధ్ర నాయకులు శాసం రామాంజనేయులు,సీనియర్ నాయకులు ఎల్లార్థి మహేష్ మాదిగ, హొలగుంద మండల అధ్యక్షులు వీరేష్, లింగంపల్లి హనుమేష్, సినిమా మంగన్న, గజ్జేహల్లి తాయన్న మరియు తదితర గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య కు

జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన

# కాంగ్రెస్ పార్టీ నాయకులు

**అశ్వాపురం డిసెంబర్ 02 సూర్య న్యూస్ :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వాపురం కాంగ్రెస్ పార్టీ మండల నాయకత్వం గురువారం తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్



కార్పొరేషన్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,భద్రాచలం మాజీ ఎమ్మెల్యే పొందేం వీరయ్య జన్మదిన సందర్భంగా వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందజేసి జన్మదిన మరియు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య, ఓరుగంటి రమేష్ బాబు, భూ రెడ్డి వెంకట్ రెడ్డి, తూము పెదరాగవులు, సామకురు వెంకన్న, కాకా రాములు, గొడ్ల నాగేశ్వరరావు, గొల్లపల్లి నరేష్, వేముల విజయ్, బచ్చు వెంకటరమణ, షారుక్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయ విధుల్లో మెరుగైన పనితీరును కనబరచండి

## కమిషనర్ సూర్య తేజ ఐ.ఏ.ఎస్

**నెల్లూరు జనవరి 02 సూర్య న్యూస్** నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని సచివాలయాల్లో విధుల నిర్వహణలో పౌర సేవలకు సంబంధించి మెరుగైన పనితీరును కార్యదర్శులు ప్రదర్శించాలని కమిషనర్ సూర్య తేజ ఆదేశించారు. స్థానిక 12/1 మేకల వారి తోట, 2/2 నేతాజీ నగర్ సచివాలయాలను కమిషనర్ గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యదర్శులతో కమిషనర్ మాట్లాడుతూ సచివాలయాల పరిధిలోని టిడ్కో గృహ లబ్ధిదారులను గృహ ప్రవేశాలు జరిపేలా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. టిడ్కో నిర్వాహకులకు అన్ని ప్రాంతాల్లోని గృహాలకు విద్యుత్ సౌకర్యం కల్పించేలా ఆదేశాలు ఇచ్చామని తెలిపారు. టిడ్కో గృహ సముదాయాలకు ప్రత్యేకంగా సచివాలయాలను కేటాయించి అక్కడి ప్రజలకు సంబంధించిన అన్ని పౌరసేవల కార్యక్రమాలను పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. విధుల నిర్వహణ పై ప్రతిరోజు సచివాలయంలోని





అన్ని విభాగాల కార్యదర్శులు ముందస్తుగా ప్రతిరోజూ సమావేశం ఏర్పాటు చేసుకొని కార్యనిర్వహణలో కార్యదర్శులు అందరూ సమన్వయంతో పాల్గొనాలని కమిషనర్ ఆదేశించారు. 12/1 సచివాలయ శానిటేషన్ కార్యదర్శి విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించినందున షోకాజ్ నోటీసు జారీ చేయమని కమిషనర్ ఆదేశించారు.

జనవరి 5న విజయవాడలో హైందవ శంఖారావం సభకు

# గ్రామ గ్రామం నుంచి హిందువులు కదలిరావాలి

**బిజెపి నేత చిలకా ప్రవీణ్ కుమార్**



**నెల్లూరు జనవరి 02 సూర్య న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో దేవాలయాలపై రాజకీయ పెత్తందాల నుంచి విముక్తి పొందేందుకు, స్వయం ప్రతిపత్తి సాధన కోసం విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో జనవరి 5, 2025న విజయవాడ, కృష్ణాజిల్లా ,గన్నవరం మండలం, కేసరపల్లె వద్ద,హైందవ శంఖారావం పేరుతో భారీ బహిరంగ సభ జరగనుందనీ బీజేపీ జిల్లా కార్యదర్శి చిలకా ప్రవీణ్ కుమార్ అన్నారు. దేవాలయాల్లో రాజకీయ జోక్యాలు మితిమీరిపోతున్నాయనిహిందూ సమాజానికి దేవాలయాలను స్వయంగా నిర్వహించగల సామర్థ్యం ఉందని తెలిపారు. దేవాలయాలు రాజకీయ నిరుద్యోగుల కోసం కాక, హిందూ ధర్మ పరిరక్షణకు నిలయాలుగా ఉండాలని స్పష్టం చేశారు.ప్రస్తుత కాలంలో దేవాలయాల రక్షణ ఇబ్బందికరంగా మారిందని, హిందువుల అనైక్యత, ఉదాసీనత వల్ల కొందరు ఇతర మతాల వ్యక్తులు హిందుత్వం పై విషం కక్కుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేవాలయాలపై ప్రభుత్వ ఆధిపత్యం వల్ల, అలాగే ఆలయాల్లో ఇతర మతాలకు చెందిన వ్యక్తులు పనిచేయడం వల్ల ఆలయాల గౌరవానికి నష్టం కలుగుతోందని తెలిపారు.లక్షలాది హిందువులు ఈ హైందవ శంఖారావం సభకు తరలి వచ్చి, హిందూ ధర్మ పరిరక్షణకు మద్దతు తెలపాలని ఆయన పిలుపునీచ్చారు.

సురక్షిత ప్రయాణానికి

# హెల్మెట్ తప్పనిసరి

**ఎస్ ఐ ఎన్. రామ్మోహన్ రెడ్డి**

**మహానంది జనవరి 02 సూర్య న్యూస్:** సురక్షిత ప్రయాణానికి ప్రతి ఒక్క వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని మహానంది ఎస్ఐ ఎన్ .రామ్మోహన్ రెడ్డి



తెలిపారు.గురువారం మహానంది మండలం గాజులపల్లి గ్రామ పరిధిలోని బోయలకుంట్ల మెట్ట ఆర్చి వద్ద ఎస్ఐ ఆధ్వర్యంలో పోలీసులు ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో వాహనాలకు సంబంధించి సరైన ధ్రువ పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్లు లేని 20 మందికి జరిమానా విధించినట్లు ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాహన దారులు తప్పకుండా హెల్మెట్ ధరించి, వాహనానికి సంబంధించిన అన్ని ధ్రువపత్రాలు, లైసెన్సులు కలిగి ఉండాలని, లేని యెడల జరిమానాలు విధిస్తామని తెలిపారు.మద్యం సేవించి వాహనాలు నడప రాదని, త్రిబుల్ రైడింగ్, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, అలాగే మైనర్లు వాహనాలు నడిపితే, వారి మీద చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.ఈ తనిఖీల్లో మహానంది పోలీస్ సిబ్బంది శేఖర్, సలాం , నారాయణస్వామి, మురళి తదితరులు పాల్గొన్నారు. పాల్గొన్నారు.

హైవే రోడ్డు విస్తరణ పనులకు తీసుకున్న భూముల రైతుల

# సమస్యలు పరిష్కరిస్తాం

**జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, ఆర్డీవో సువర్ణ**

**గోరంట్ల జనవరి 02 సూర్య న్యూస్** హైవే విస్తరణ పనుల కోసం భూములు ఇచ్చి కోల్పోయిన రైతులందరికీ ప్రభుత్వం ద్వారా అర్హత మేరకు పరిహారం తప్పనిసరిగా అందిస్తామని శ్రీ సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, ఆర్డీవో సువర్ణ తెలిపారు.మండలంలోని మంధలపల్లి గ్రామ సచివాలయంలో రోడ్డు పనులకు భూములు ఇచ్చిన రైతులకు ఆర్డిఓ సువర్ణ అధ్యక్షతన గ్రామసభను నిర్వహించారు, ప్రధానంగా ముదిగుబ్బ- కోదూరు ( 342) రోడ్డు నిర్మాణానికి మొదటి ప్రకటనలోని కొంతమంది రైతులకు పరిహారం సక్రమంగా అందలేదని అయినా రెండవ ప్రకటన వచ్చిందని జాయింట్ కలెక్టర్ కు తెలిపారు, అయితే





పరిహారం ఎందుకు ఆలస్యం అవుతుంది అర్హత ఉన్న ఎందుకు రైతుల ఖాతాలలోకి పరిహారం జమ కాలేదు మరియు కోర్టు కేసులు ఎంతవరకు పరిష్కారం అయ్యాయి తదితర సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ అధికారులతో చర్చించి వేగవంతంగా రోడ్డు విస్తరణ పనులకు సంబంధించిన పరిహారం అందిస్తామని జాయింట్ కలెక్టర్ హామీ ఇచ్చారు, ఎలాంటి పొరపాట్లు జరిగిన వాటిని సవరించి రైతులందరికీ న్యాయం చేస్తామని తెలిపారు, ఈ సమావేశంలో తహసిల్దార్ మారుతి సర్పంచ్ ప్రమీల ముసలి రెడ్డి ,రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు, అనంతరం ఆర్డీవో సువర్ణ తాసిల్దార్ కార్యాలయం సందర్శించి పలు రికార్డులను పరిశీలించారు అలాగే రైతులకు ప్రజలకు సంబంధించిన అర్జీలను సమస్యలను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు.

వాహనం నడిపేటప్పుడు

# హెల్మెట్ లేకుంటే కఠిన చర్యలు

**: కొత్తపేట ఎస్సై సురేంద్ర**

**కొత్తపేట జనవరి 02సూర్య న్యూస్ :** వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ లేకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని కొత్తపేట ఎస్సై సురేంద్ర అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ,కొత్తపేట డిఎస్పీ ,రావులపాలెం రూరల్ సి.ఐ పర్యవేక్షణలో కొత్తపేటలో గురువారం మారుతి




సెంటర్ లో ద్విచక్ర వాహనాల నెంబర్ ప్లేట్,హెల్మెట్ లపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగిందన్నారు.ద్విచక్ర వాహనాల నెంబర్ ప్లేట్ లేకుండా ఉన్న వాహనాలు,అలాగే హెల్మెట్ లేకుండా డ్రైవింగ్ చేస్తున్న వాహనాలను సీజ్ చేయడం జరిగింది అని తెలిపారు .రానున్న సంక్రాంతి పండగ నేపథ్యంలో ప్రమాదాల నివారించేందుకు ఈ డ్రైవ్ లు నిర్వహిస్తామన్నారు. ద్విచక్ర వాహనాల పై ప్రయాణాలు చేసేటప్పుడు తప్పనిసరిగా పత్రాలు,నెంబర్ ప్లెట్లు,హెల్మెట్ కలిగి ఉండాలన్నారు. లేకుండా వాహనాలు కనిపిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# కొత్త సాంబశివరావు మరణం చాలా బాధాకరం...పార్టీకి తీరని లోటు

**మైలవరం శాసనసభ్యులు శ్రీ వసంత వెంకట కృష్ణప్రసాదు ..వెలదికొత్తపాలెంలోని వారి స్వగృహంలో సాంబశివరావు సంతాప సభ...విగ్రహావిష్కరణ**

**ఎన్టీఆర్ బ్యూరో జనవరి 02 సూర్య న్యూస్ :** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, చందర్లపాడు మండల పరిషత్తు మాజీ అధ్యక్షులు, నందిగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, కొత్త వెంకట సాంబశివరావు మరణం చాలా బాధాకరమని ఆయన మృతి పార్టీకి తీరనిలోటని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. చందర్లపాడు మండలం, వెలదికొత్తపాలెంలోని వారి స్వగృహంలో సాంబశివరావు సంతాప సభ, విగ్రహావిష్కరణ గురువారం జరిగింది. ఈ సభలో ప్రభుత్వ విప్, నందిగామ శాసనసభ్యురాలు, తంగిరాల సౌమ్య , ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షులు నెట్టెం రఘురాం , మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్త సాంబశివరావు విగ్రహాన్ని ఆవిష్కరిం చారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా మైలవరం శాసనసభ్యులు వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ కొత్త సాంబశివరావు సుదీర్ఘ కాలంపాటు గ్రామ పెద్దగా, చందర్లపాడు





మండలంలో, నందిగామ నియోజకవర్గ స్థాయిలో నాయకునిగా తెలుగుదేశం పార్టీకి, ప్రజలకు విశేష సేవలు అందించారన్నారు. ముక్కుసూటి మనస్తత్వంతో తను నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేసిన సమర్ధవంతమైన నాయకులు సాంబశివరావు ని పేర్కొన్నారు. ముక్కుసూటిగా పనిచేసినా నిగర్వీగా సేవలను అందించారన్నారు. ముక్కుసూటి వైఖరికి, గర్వానికి ఉన్న తేడాను అందరూ గమనించాలన్నారు. ఆయన సేవలు ఈ ప్రాంత ప్రజలు ఎప్పుడూ గుర్తుంచుకుంటారని పేర్కొన్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### మాల మహానాడు ఆధ్వర్యంలో బెల్ట్ షాపులు

## బంద్ చేయాలని నిరాహార దీక్ష




**అశ్వాపురం జనవరి02 సూర్య న్యూస్** : మండలంలో విచ్చలవిడిగా నడుపుతున్న బెల్ట్ షాపులను రద్దు చేయాలని, అలాగే రెస్టారెంట్లు లో మద్యం అమ్మకూడదు అని, వైన్ షాపులలో అన్ని రకాల మద్యం అందుబాటులో ఉండాలని నిరాహార దీక్ష చేస్తున్న మాల మహానాడు నాయకులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాల మహానాడు కార్యదర్శి కాల్వ సంసోన్, జిల్లా సహాయ కార్యదర్శి మేకల భాస్కర్తదితరులు పాల్గొన్నారు.

### ఎస్సీ వర్గీకరణ ప్రక్రియను

## వేగవంతం చేయాలి

**రాజీవ్ రంజన్ మిశ్రా కమిటీకి కోరిన ముత్యాల గాదిలింగ**

**రాయలసీమ కోఆర్డినేటర్ డిసెంబర్ 02 సూర్య న్యూస్** ఎస్సీ వర్గీకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా నాయకులు ముత్యాల గాదిలింగ కోరారు.గురువారం కర్నూలు కు వచ్చిన రిటైర్డ్ ఐఎఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రా ను కలిసి షెడ్యూల్డ్ ఉప-కులాల వర్గీకరణ పై నివేదిక అందించినట్లు తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ -



షెడ్యూల్డ్ ఉప కులాల వర్గీకరణ న్యాయమైనదన్నారు.రాష్ట్రంలో ఉండే షెడ్యూల్డ్ ఉప-కులాలలో ఒక వర్గమే అభివృద్ధి పథంలో ప్రయాణించకుండ అన్ని ఉపకులాల వారికి సమ న్యాయంజరగాలన్నారు. సామాజిక,విద్యా,రాజకీయ,ఉద్యోగ పరంగా అన్ని రంగాలలోనూ వెనుకబడి ఉన్నారన్నారు.కనుక జనాభా ప్రతిపాదికన ఉపకులాల ఏబిసిడి గా వర్గీకరణచేపట్టాలని విన్నవించారు.జనాభ గణన ఆధారంగా వర్గీకరణ తెలుగు రాష్ట్రాలలో మూడు దశాబ్దాలుగా మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో వర్గీకరణ సాధించి తీరుతామన్నారు.

### సంక్రాంతి సంబరాలకు...

## స్వాగతం సుస్వాగతం

**తాళ్ళపూడి జనవరి 02 సూర్య న్యూస్ :** కొవ్వూరు నియోజకవర్గం లోని తాళ్లపూడి మండలంలో ఉన్న అన్నదేవరపేట, మరియు గజ్జరం నుంచి సగ్గొండ వెళ్ళే రోడ్ లోని గోపవరం వెళ్ళే మలుపు దారి వద్ద ఉన్న మామిడి తోటలో సంక్రాంతి సంబరాలు ప్రారంభమవుతున్నాయి అంటు సకుటుంబ సపరివార సమేతంగా వచ్చి ఈ సంక్రాంతి సంబరాలను విజయవంతం చెయ్యాలని కోరుకుంటున్నాం అని తాటాకు పందెర్లు,ఎడ్ల బండ్లు , గడ్డి మెట్లు మరియు , కల్లపు జల్లి వేసిన రంగుల ముగ్గులు,మరియు చిన్న పిల్లల ఆటలు, పాటలు,గాలి పటాలు, తిరునాళ్ళను తలపించే బెల్లం జీడులు, ఖర్జూరం బండ్లు, గంగిరెద్దులా నృత్యాలు ఇవన్నీ సంక్రాంతి సంబరాల్లో మీ కనులను కనువిందు చేస్తాయి పల్లెటూరు వాతావరణం మధ్య సాగే ఈ సంక్రాంతి సంబరాలను తిలకించి విజయవంతం చెయ్యాలని మరోసారి కోరుకుంటున్నాం అని టిడిపి యువగళం నాయకులు మరియు కార్యకర్తలు తెలిపారు .

### ఎమ్మెల్యేను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన

## మున్నూరు కాపు సంఘం నాయకులు

**అశ్వాపురం జనవరి 02 సూర్య న్యూస్ :** మణుగూరు ప్రజా భవన్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నూతన సంవత్సర 2025 సందర్భంగా పినపాక నియోజకవర్గం గౌరవ



శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన పినపాక నియోజకవర్గం మున్నూరు కాపు సంఘం నాయకులు.ఈ కార్యక్రమంలో కమటం వెంకటేశ్వర్లు, బెల్లంకొండ రామారావు, బెల్లం కొండ వాసుదేవరావు, గాండ్ల సురేష్, ప్రభాకర్ రావు, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శక్తిభవనంలో నూతన సంవత్సర వేడుకలు

**మహిళల అభివృద్ధి రాష్ట్ర ధ్యేయం ఎంపీపీ దాసరి సునీత**


**బుక్కరాయసముద్రం జనవరి0 2 సూర్య న్యూస్ :** స్థానిక మండల కేంద్రంలోని శ్రీ శక్తి భవనం నందు నూతన సంవత్సర వేడుకలుఎంపీపీ సునీత, ఏపీఎం నారాయణ స్వామి




ఆధ్వర్యంలో ఘనంగా జరుపు కున్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ నూతన సంవత్స రంలో ప్రజలందరూ ఆరోగ్య వంతులుగా ఉండి అభివృద్ధి చెందాలన్నారు. రాష్ట్ర ప్రభు త్వం మహిళలను ఆదుకునేం దుకు కోట్లాది రూపాయలు లోన్లను మంజూరు చేయడం జరిగిందన్నారు. మహిళల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుంద న్నారు.ఈ కార్యక్రమంలో బుల్లె నారాయణ స్వామి, సీసీ లు, అనిమెటర్లు పాల్గొన్నారు.

# ఏకగ్రీవంగా పట్టణ బిజెపి అధ్యక్షుడి ఎన్నిక

**హిందూపురం జనవరి 02సూర్య న్యూస్** స్థానిక పట్టణంలోని ఓకళ్యాణ మండపంలో బిజెపి సమీక్ష సమావేశం ఏర్పాటుచేసి ఏకగ్రీవంగా నూతనంగా పట్టణ బిజెపి అధ్యక్షుడిగా బి ఉదయ్ కుమార్ ను ఎన్నుకున్నారు,ఈ సందర్భంగా జిల్లా పార్టీ కార్యదర్శి,ఎన్నికల పర్యవేక్షకుడిగా వ్యవహ రించిన తిరుమలేష్ ఆధ్వర్యంలోబిజెపి నాయకులు కార్యకర్తలతోఅభిప్రాయాలు సేక రించి హిందూపురం పట్టణ బిజెపి అధ్యక్షుడిగా బి ఉదయ్ కుమార్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు,బిజెపి నాయకులు కార్యకర్తలు తనపై ఎంతో నమ్మకముతో పట్టణ అధ్యక్షు డుగా ఎన్నుకోవడం చాలా సంతోషమని మీ యొక్క నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ బలోపేతం తో పాటు ప్రజా సంక్షేమం కోసం తన వంతు కృషి చేస్తానని



పట్టణ బిజెపి అధ్యక్షుడిగా ఎన్నికైన బి ఉదయ్ కుమార్ తెలిపారు,తన ఎన్నికకు సహాయ సహకారాలు అందించిన బిజెపి కుటుంబ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు,ఈ సందర్భంగా నూతనంగా బిజెపి అధ్యక్షుడిగా ఎన్నికైన ఉదయ్ కుమార్ కు పలువురు పూలమాలలు వేసి శాలువాలు కప్పి సన్మానిస్తూ అభినందనలు తెలిపారు,ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు,తిరుపతిపార్టీ ఇంచార్జ్ పిడి పార్థసారథి జిల్లా ఉపాధ్యక్షుడు వరప్రసాద్. అసెంబ్లీ కన్వీనర్ ఆదర్శ్ కుమార్ .మహిళా మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు భాగ్యలక్ష్మి గౌడ్, నాయకులు శంకర్. అనిత .రమ్య. భారతి. శేఖర్ .సునీల్ కుమార్ .బండి క్రిష్టప్ప .మోహన్. లక్ష్మీనారాయణ. పృధ్వి తదితరులు పాల్గొన్నారు.

### సూర్య వెలుగు క్యాలెండర్ ఆవిష్కరించిన లక్ష్మీ స్ హాస్పిటల్

## మేనేజింగ్ & డైరెక్టర్ ప్రముఖ డాక్టర్ రఘునాథ్ రెడ్డి



**నంద్యాల జనవరి 02 సూర్య న్యూస్** పట్టణంలోని లక్ష్మీ స్ హాస్పిటల్, యజమాని, మరియు ప్రముఖ డాక్టర్ రఘునాథ్ రెడ్డి చేతుల మీదగా సూర్య వెలుగు జాతీయ దినపత్రిక 2025, నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన డాక్టర్ రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ నిజాయితీకి నిలువెత్తు రూపమైన సూర్య వెలుగు క్యాలెండర్ ను ఆవిష్కరించడం,చాలా సంతోషంగా ఉందని, అలాగే సూర్య వెలుగు యాజమాన్యానికి, మరియు, పత్రికా సిబ్బంది కి అధికారులకు, ప్రజా ప్రతినిధులకు, నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు.

### స్కూల్ కమిటీ చైర్మన్ లకు, ప్రధానోపాధ్యాయులకు

## శిక్షణ కార్యక్రమం

**సి.బెళగల్ జనవరి 02 సూర్య న్యూస్ :** మండలంలోని స్థానిక వెలుగు మహిళా భవన్ లో ఏర్పాటుచేసిన స్కూల్ కమిటీ చైర్మన్ లకు, పాఠశాల ప్రధానోపాధ్యాయులకు శిక్షణ





కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల ఎడ్యుకేషనల్ ఆఫీసర్ జ్యోతి, అదం భాషలు పాల్గొన్నారు.ఎంఈఓ జ్యోతి మాట్లాడుతూ స్కూల్ కమిటీ చైర్మన్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇద్దరు కలిసి సమన్వయంతో పాఠశాలను ఉన్నత స్థాయిలో ఉండేటట్లు చేయాలని సూచించారు.కమిటీ చైర్మన్ లో వారంలో రెండుసార్లు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అమలును తనిఖీ చేయాలనే తనిఖీ చేసిన సమయంలో ఫోటోలను యాప్ లో అప్లోడ్ చేయాలని , అలాగే మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనాన్ని అందించేటట్లు భోజన నిర్వాహకులను పరిశించాలన్నారు, అలాగే మరుగుదొడ్ల నిర్వహణను కూడా పరిశీలించాలన్నారు.ఈ శిక్షణ కార్యక్రమానికి మండలంలోని ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలల యొక్క స్కూల్ కమిటీ చైర్మన్ లు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

### ఆర్డీవో భరత్ నాయక్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన

## వీఆర్వో సంఘం గ్రేడ్- 2 జిల్లా అధ్యక్షుడు ఆనంద్ కుమార్



**దేవనకొండ జనవరి 02 సూర్య న్యూస్:** పత్తికొండ ఆర్డిఓ భరత్ నాయక్ ను వీఆర్వో గ్రేడ్ -2 సంఘం జిల్లా అధ్యక్షులు ఆనంద్ కుమార్ గురువారం మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారికంగా జనవరి ఒకటో తేదీన కలవాల్సి ఉండగా మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ మన్మోహన్ సింగ్ సంతాప కార్యక్రమము సందర్భంగా ప్రభుత్వపరంగా నూతన సంవత్సర వేడుకలకు దూరంగా ఉంటూ రెండవ తేదీన ఈ యొక్క విషెస్ తెలిపే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఇందులో భాగంగా పత్తికొండ ఆర్డిఓ ను ఆనంద్ కుమార్ పూలమాలలతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపడం జరిగింది అని పేర్కొన్నారు.

## మత్తు వదలరా ... ని(స్సా)ద్ర బాబు...!

**చిన్నగొట్టిగల్లు జనవరి 02 సూర్య న్యూస్:** ఆకలి రుచి ఎరుగదు.. నిద్ర చోటు ఎరుగదు అన్నది అంటే ఇదేనేమో... పడుకోవడానికి పరుపే అవసరం లే...నిద్రించడానికి కాస్త చోటుంటే చాలు ఎక్కడైతే ఏమి అన్నట్లుగా ఉంది మందు బాబు పరిస్థితి...తాను తాగిన మందుతో మత్తు ఎక్కిందేమో గాని తాను నిద్రించాడానికి ఎంపిక చేసుకున్న స్థలం మాత్రం విమర్శలకు తావిచ్చింది. గురువారం సంత కారణంగా జనాభా రద్దీగా



ఎక్కువగా ఉండే ప్రదేశం భాకరాపేట బస్ స్టాప్లు. బస్సుల రాకపోకలకు అంతరాయంగా ఉండే రద్దీ ఇప్పుడు కాస్త ఆ మందుబాబు పై జనాలు దృష్టి సారించారు. ఆ మందు బాబు నిద్రకు ఇబ్బంది కలగకుండా ప్రయాణికులే కాదు ఏకంగా బస్సులు కూడా దూరంగానే ఆగి నిలిచిపోయాయి. ఆ దృశ్యాన్ని చూసిన జనాలు మాత్రం పగలబడి నవ్వుకుంటున్నారు. కానీ ఇవేమీ అతనికి పట్టనట్లుగా ఉంది తాను మాత్రం సుఖంగా నిద్రపోతున్నాడు. ఈ మత్తు వదిలేది ఎప్పుడు అతడు నిద్ర లేచేది ఎప్పుడు.. బహుశా మత్తు వదిలించేది ఎవరు. పొరపాటున ఇలాంటి సంఘటనలతో ప్రమాదం జరిగితే దానికి బాధ్యులు ఎవరు ఇలా ఒకటా రెండా ఎన్నెన్నో ప్రశ్నలు తలెత్తెలా జనాలు మానవనీయంతో మాట్లాడుకోవడం భాకరాపేటలో చర్చనీయంశంగా మారింది.

### సబ్ జైల్ లోని కార్యకర్తలను పరామరచించిన

## వైసిపి నాయకులు

**హిందూపురం జనవరి 02సూర్య న్యూస్** స్థానిక నియోజకవర్గం చిలమత్తూరు మండలం పెద్దనపల్లి గ్రామంలో వైఎస్ఆర్సిపి కార్యకర్తలపై తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్



రంగారెడ్డి దాడి చేసి, వారిపైనే అధికార దర్పంతో కేసు నమోదు చేయడంతో అరెస్టయి హిందూపురం సబ్ జైల్లో ఉన్న ముగ్గురు వైయస్సార్సీపి కార్యకర్తలను శ్రీ సత్య సాయి జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షురాలు మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్ హిందూపురం వైయస్ఆర్సీపీ నాయకులు వేణు రెడ్డి వైసీపీ నాయకులతో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్యకర్తలు అధైర్య పడకుండా సమిష్టిగా పార్టీ కోసం కృషి చేయాలని, అలాంటి వారికి పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రతి గ్రామంలో వైయస్సార్సీపి కార్యకర్తలపై దాడులు చేస్తున్నారని, అధికారులు పోలీసులు తెలుగుదేశం పార్టీ వారికే వత్తాసు పలుకుతున్నారని, అలా ఇబ్బందులు పడుతున్న వారికి వైఎస్ఆర్సిపి అండగా ఉంటుందని తెలియజేశారు. హిందూపురంలో బాలకృష్ణ అండదండలతో వైసిపి నాయకులపై దాడులు అధికమయ్యాయని ఎల్లప్పుడూ శాంతి కోసం పాటుపడతానని రకాల పాలు పలికే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రాష్ట్రవ్యాప్తంగా మహిళలపై దాడులు బీసీలపై ఎస్సీ లపై దాడులు జరుగుతున్న ప్రశ్నించలేరని నిలదీశారు. ఇప్పటికైనా వైసీపీ నాయకులపై దాడులు ఆపకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో వై సి పి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏనుగుల దాడులతో పంట నష్టాలు

**ప్రభుత్వమే ఆదుకోవాలంటూ రైతులు డిమాండ్**

**చిన్నగొట్టిగల్లు జనవరి0 2 సూర్య న్యూస్** చిన్నగొట్టిగల్లు మండలం దిగవూరు పంచాయతీలో ఏనుగుల బీభత్సకరంగా పంట నష్టాలను చేస్తున్నాయి. గత రెండు నెలలుగా ఏనుగులు రైతుల పంటలను ధ్వంసం చేసి నష్టం వాటిల్లేలా చేసాయి. ఈ ఏనుగుల మందలను అటవీ సరిహద్దులకు పంపడానికి అధికారులు ప్రజలు ఏకమై ప్రయత్నించినప్పటికీ పూర్తిగా అరికట్టలేకపోయారు. దీంతో రైతులు ఏనుగుల బారి నుంచి తమ పంట పొలాలను కాపాడాలని రైతులు నిరసనలతో ధర్నాలు చేశారు. అయితే జనవరి ఒకటవ తేదీ బుధవారం రాత్రి దిగవూరు పంచాయతీ శాంతినగర్ కు చెందిన దండు లక్ష్మయ్య పంట పొలాలలో ఉన్న మామిడి చెట్లను ధ్వంసం చేయడమే కాకుండా మోటారు, పైపులైన్లను పెకిలించి విరిచేశాయి. సుమారు రెండు లక్షల రూపాయలకు పైగా ఆస్తిని నష్టం చేయడంతో రైతు దండు లక్ష్మయ్య లబోదిబోమన్నారు. పంటలను సాగించడానికి అప్పులు చేసి మోటారు పైపులను బిగిస్తే ఏనుగులు ధ్వంసం చేయడంతో అప్పులు వాటి వడ్డీలే తనకు మిగిలాయని ఆయన కంటతడి





పెట్టారు . ప్రభుత్వమే తమను ఆదుకోవాలని ఆయన కోరారు. ఏనుగుల దాడులతో పంట నష్ట రైతులను పరిహారంతో ఆదుకోవడానికి అంచనాలను ప్రణాళికలుగా సిద్ధం చేయాలని ఎమ్మెల్యే పులివర్తి నాని సంబంధిత అధికారులకు ఆదేశించిన విషయం విదితమే. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఏనుగుల దాడులతో నష్టపోయిన రైతులను ఆదుకునేలా సహాయక చర్యలు చేపట్టాలని పలువురు రైతులు డిమాండ్ చేస్తున్నారు.

సూర్య



### బృహన్నల పేట అర్బన్ హెల్త్ సెంటర్

# ఆకస్మిక తనిఖీ

**విధులకు రావడంలేదని రోగుల ఫిర్యాదు**

**20 రోజుల నుంచి సిబ్బంది రావడంలేదని తెలిసి ఆగ్రహం**

**ప్రక్షాళనచేయాలని డిఎంఅండ్ హెచ్ ఓ కు ఫోన్ చేసిన ఎమ్మెల్యే**







**రాజమహేంద్రవరం (సిటీ) జనవరి 02 సూర్య న్యూస్:** అర్బన్ హెల్త్ సెంటర్ లో సిబ్బంది అందుబాటులో ఉండడం లేదని రోగుల నుంచి ఫిర్యాదు రావడంతో ఆయన గురువారం ఉదయం ఎంహెచ్ ఓ డాక్టర్ వినూత్న తో కలిసి హెల్త్ సెంటర్ ను ఆకస్మిక తనిఖీ చేశారు. అక్కడ విధుల్లో లేని సిబ్బందిపై ఎమ్మెల్యే మండిపడ్డారు. ఉదయం 9 గంటలకు రావలసిన సిబ్బంది 12.30 గంటలకు వచ్చి 1 గంటకు వెళ్ళి పోతున్నారని రోగులు ఫిర్యాదు చేశారు.అటెండన్స్ రిజిష్టర్ పరిశీలించి 20 రోజులుగా సంతకాలు లేకపోవడంతో వారిని ఎమ్మెల్యే మందలించారు.పై అధికారులు తనిఖీలకు వస్తారనే భయం కూడా లేకపోతే ఎలా అని వ్యాఖ్యానించారు. ఫోన్ చేయడంతో ఒక ఉద్యోగి వచ్చారు. డ్యూటీ డాక్టర్ తో పాటు నర్స్ లు కూడా అందుబాటులో లేకపోతే రోగులు ఎక్కడకు వెళతారని ప్రశ్నించారు.అందరూ ప్రభుత్వ ఆసుపత్రికి వెళితే అక్కడ ఒత్తిడి పెరుగుతుందని, అర్బన్ హెల్త్ సెంటర్లలో చికిత్స అందించాలికదా అని సిబ్బందిని నిలదీశారు.డ్యూటీ డాక్టర్ కు ,ఫోన్ చేసిన ఎమ్మెల్యే ఎందుకు రావడం లేదని అడిగారు.డీఎంఅండ్ హెచ్ ఓ కు ఫోన్ చేసి అర్బన్ హెల్త్ సెంటర్ పరిస్థితి వివరించి సిటీ లోని అర్బన్ హెల్త్ సెంటర్లను ప్రక్షాళన చేయాలని సూచించారు.తరచుగా పర్యటించి పరిశీలించకపోతే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందవని అన్నారు. గడువు దాటిన మందులను ఆసుపత్రిలో తగలపెట్టినట్లు తెలియడంతో ఆ ఉద్యోగిపై ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు ఆగ్రహం వ్యక్తం చేశారు.దీనిపై కేసు పెట్టాల్సి ఉంటుందని హెచ్చరించారు.అర్బన్ హెల్త్ సెంటర్ల సిబ్బంది తీరు మార్చుకోకపోతే ఇంకా ఉపేక్షించేది లేదని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు తీవ్ర స్థాయిలో హెచ్చరించారు.ఆయన వెంట స్థానిక నాయకులు ఉన్నారు.

### జిల్లాలో శుక్రవారం 15 గ్రామాలలో


# రెవెన్యూ సదస్సుల నిర్వహణ

**కర్నూలు జనవరి 02 సూర్య న్యూస్ :** జిల్లాలో శుక్రవారం 15 గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నారు.ఆదోని రెవెన్యూ డివిజన్ లోని గోనెగండ్ల మండలంలోని ఎస్ లింగం దిన్నె గ్రామము, నందవరం మండలంలోని పొనకలదిన్నె గ్రామం, ఎమ్మిగనూరు మండలంలోని పెసలదిన్నె గ్రామము, కోసిగి మండలంలోని జంబులదిన్నె గ్రామము,కౌతాళం మండలంలోని రౌడూరు గ్రామం, మంత్రాలయం మండలంలోని కాచాపురం గ్రామం, పెద్ద కడుబూరు మండలంలోని హెచ్ మురువాని గ్రామము,ఆదోని మండలంలోని దిబ్బనకల్లు గ్రామం,హొలగుంద మండలంలోని లింగడహల్లి గ్రామము,కర్నూలు రెవెన్యూ డివిజన్ లోని కల్లూరు మండలంలోని ఏ గోకులపాడు గ్రామము,కర్నూలు రూరల్ లోని దిగువపాడు గ్రామం, పత్తికొండ రెవిన్యూ డివిజన్లోని పత్తికొండ మండలంలోని దేవనబండ గ్రామము, క్రిష్ణగిరి మండలంలోని ఎస్ హెచ్ ఎర్రగుడి గ్రామము, ఆలూరు మండలంలోని మరకట్టు గ్రామం,ఆస్పరి మండలంలోని బనవనూరు గ్రామం, మొత్తము 15 గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నారు.

### జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు,జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావుకు

## ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు అడపా మోహన్ మాదిగ శుభాకాంక్షలు

**చిలకలూరిపేట జనవరి 02 సూర్య న్యూస్ :** జిల్లా సమగ్రాభివృద్ధికి అధికారులను సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్లాలని. ప్రజాపాలన పథకాలు అర్హులకు అందేలా





లక్ష్యంగా పనిచేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు అడపా మోహన్ మాదిగ ఆకాంక్షించారు. నూతన సంవత్సరం సందర్భంగా 2025 నూతన సంవత్సరం సందర్భంగా పల్నాడు జిల్లా కలెక్టర్ పి అరుణబాబు ను క్యాంపు కార్యాలయంలో కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. భారత రాజ్యాంగ పుస్తకం అందజేశారు.అనంతరం పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావును కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గత సంవత్సరంలో తీసుకున్న వినూత్న నిర్ణయాలు ప్రజలతో మమేకమయ్యేందుకు దోహదపడ్డాయని,వాటి స్ఫూర్తితో కొత్త సంవత్సరంలో మరింత అద్భుతమైన పోలీసింగ్‌ను ప్రజలకు అందించి, ప్రజలకు మరింత సేవ చేయాలని కోరారు. 2025 నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో పోలీసులు ప్రజలకు మధ్య సత్సంబంధాలు మెరుగుపడ్డాయని, జిల్లాలో శాంతిభద్రతలు పరిరక్షణలో, సంఘ విద్రోహచర్యలను నిరోధించేందుకు చేస్తున్న కృషి సత్ఫలితాలు ఇచ్చిందని వెల్లడించారు.నూతన సంవత్సరంలో ప్రతి ఇంటా సుఖ శాంతులు వెల్లివిరియాలని ఆకాంక్షించారు.

# రాజంపేట గ్రామంలో హత్యాప్రయత్నం

**కేసులో వ్యక్తికి రిమాండ్**

**తూర్పుగోదావరి /సీతానగరం జనవరి 02 సూర్య న్యూస్:** స్థానిక సీతానగరం పోలీస్ స్టేషన్లో ఇచ్చిన సమాచారం మేరకు రాజంపేట గ్రామంలో గల బీసీ కాలనీలో డిసెంబర్



31వ రాత్రి అల్లరి చేష్టలు గొడవలకు దారి తీసే విధంగా రాజంపేట గ్రామంలో బీసీ కాలనీలో కొంత మంది మహిళలు ముగ్గువేస్తున్న సమయంలో దుర్గా ప్రసాద్ మరికొంత మంది ద్విచక్ర వాహనంపై వచ్చి బైక్ స్పీడ్ పెంచుతూ మహిళలను అసభ్యకరంగా కామెంట్స్ చేస్తుండడంతో అదే వీధికి రాజంపేట గ్రామానికి చెందిన దాసరి రాము ప్రశ్నించడంతో కావాలనే తమతో కర్రలతో దాడి చేశారని ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు .కోరుకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్తి కిషోర్ ముద్దాయిని కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందని ఈ గొడవపై హత్య ప్రయత్నం 307, 354, 324 క్రింద ఏడుగురు పై కేసు నమోదు చేయడంతో పాటు ఒక వ్యక్తికి రిమాండ్ కు తరలించారని స్థానిక ఎస్సై రామ్ కుమార్ తెలియజేశారు.

### 15 ఇంటర్మీడియట్ కళాశాల విద్యార్థులకి...

# మధ్యాహ్న భోజన పథకం

**భోజన పథకాన్ని అందుకొనున్న 5425 మంది విద్యార్థినీ విద్యార్థులు -జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి**

**రాజమహేంద్రవరం (సిటీ) జనవరి 02సూర్య న్యూస్:** జిల్లా వ్యాప్తంగా అన్నీ ప్రభుత్వ పాఠశాలలో అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని జూనియర్ కళాశాల లో కూడా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఏర్పాట్లు చేసినట్లు కలెక్టరు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 15 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకుంటున్న. 5,425 మంది విద్యార్థినీ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయనున్నట్లు తెలిపారు. జనవరి 4 వ స్థానికంగా ఉన్న శాసన సభ్యులు సమక్షంలో ఇంటర్ మీడియేట్



విద్యార్థులకి మధ్యాహ్న భోజన పథకాన్ని ఘనంగా ప్రారంభించడానికి చురుగ్గా ఏర్పాట్లు చేసినట్లు కలెక్టరు తెలిపారు. జూనియర్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలులో భాగంగా 12 కాలేజీలను సమీపంలో ఉన్న ప్రభుత్వ పాఠశాల మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులను అనుసంధానం చెయ్యడం జరిగిందనీ తెలిపారు. రాజమహేంద్రవరం జూనియర్ కళాశాల కు, ధవళేశ్వరం జెడ్పీ హై స్కూల్ ఆవరణలో ఉన్న జూనియర్ కళాశాల కు , రంగంపేట జెడ్పీ హై స్కూల్ ఆవరణలో ఉన్న జూనియర్ కళాశాల కు ఇస్కాన్ సంస్థ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయటం జరుగుతుందని వెల్లడించారు. పకడ్బందీగా జూనియర్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయటం కోసం జిల్లా పాఠశాల విద్యా అధికారితో సంబంధిత జిల్లా ఇంటర్మీడియట్ అధికారి సమన్వయం చేసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. సంబంధించిన జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు తో సమన్వయం చేసుకోవడం, వండిన ఆహార పదార్థాలను ఆయా జూనియర్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందజేయడం లో స్థానికంగా ఏర్పాట్లు చేసుకోవడం పై దిశా నిర్దేశనం చెయ్యడం జరిగిందని కలెక్టర్ పి ప్రశాంతి తెలియా చేశారు. ఈ మేరకు జిల్లా ఇంటర్మీడియట్ అధికారి జే వి వి సుబ్రహ్మణ్యం, జిల్లా పాఠశాల విద్యాధికారి కె వాసుదేవరావు కు కలక్టర్ సూచనలను ఇవ్వడం జరిగింది.

### వీఆర్వోల సంఘ మండల అధ్యక్షుడు

# మునిరత్నం సెక్రటరీగా మస్తాన్






**చిన్నగొట్టిగల్లు జనవరి 02 సూర్య న్యూస్:** చిన్న గొట్టిగల్లు మండలం వీఆర్వోల సంఘం మండల అధ్యక్షుడిగా కే మునిరత్నంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భం గా అధ్యక్షుడు మునిరత్నం మాట్లాడుతూ వీఆర్వోల సమస్యల పరిష్కారానికి తన వంతు బాధ్యతగా కృషి చేస్తానని అన్నారు. విఆర్ఓలు ప్రభుత్వానికి అందించాల్సిన సేవలు గురించి వివరించారు. తనపై పూర్తి నమ్మకంతో అధ్యక్షునిగా ఎన్నుకున్న వీఆర్వో లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యవర్గం లో గౌరవ సలహాదారునిగా శ్రీనివాసులు ఉపాధ్యక్షులుగా రాధమ్మ, సెక్రటరీ గా మస్తాన్ బాబు లును ఎన్నుకొన్నారు. రెవిన్యూ సిబ్బంది వీరికి తమ అభినందనలు తెలిపారు. అనంతరం తహసీల్దార్ జనార్ధన్ రాజుకు వినతి పత్రం సమర్పించారు.

### పేదలకు దుస్తులు పంపిణీ చేసిన

# న్యాయవాది కప్పల సునీల్

**ఆత్రేయపురం /ఆలమూరు జనవరి 02 సూర్య న్యూస్ :** నిరుపేదలకు తోచిన రీతిన సాయ మందించడంలోనే ఆత్మసంతృప్తి కలుగుతుందని, ఎంత సంపాదించామన్న దానికంటే



ఎందరికి సాయం చేశామన్నదే ముఖ్యమని ప్రముఖ న్యాయవాది, టిడిపి రాష్ట్ర లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి కప్పల సునీల్ కుమార్ అన్నారు. ఆయన కుమార్తెతో కలిసి మండల కేంద్రమైన ఆలమూరులో నిరుపేదలైన వృద్ధులకు కొత్త సంవత్సర వేడుకలలో భాగంగా నూతన వస్త్రాలను పంపిణీ చేశారు.ముందుగా వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ కేక్ కట్ చేసి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాబోవు కాలంలో పేదలకు మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తూ ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ ఆయన కుటుంబ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామ నాయకులు, వృద్ధులు పాల్గొన్నారు.

# సీఐ కౌలుట్లయ్యని కలిసిన నూతన ఎస్.ఐ విజయ్ కుమార్

**శింగనమల జనవరి 02సూర్య న్యూస్** శింగనమల సర్కిల్ కార్యాలయంలో సీఐ కౌలుట్లయ్యని శింగనమల నూతన ఎస్.ఐ విజయ్ కుమార్ కలిసి తన జాయినింగ్ రిపోర్ట్ అందించడం జరిగింది.అనంతరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్బంగా సీఐ



కౌలుట్లయ్య మాట్లాడుతూ విజయ్ కుమార్ గతంలో రైల్వే(GRP)లో పనిచేస్తూ శింగనమల ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించారని తెలియజేశారు.శింగనమల మండల ఎస్ ఐ గా బాగా పనిచేసి మండలంలో శాంతి,భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని తెలియజేశారు.

### బీజేపీ సంస్థగత నిర్మాణంలో భాగంగా

# తొమ్మిదవ మండలం బీజేపీ అధ్యక్షురాలిగా ఏకగ్రీవంగా ఎన్నికైన యెర్రా నాగదేవి

**రాజమహేంద్రవరం (సిటీ) జనవరి 02సూర్య న్యూస్:** బీజేపీ సంస్థగత నిర్మాణంలో భాగంగా రాజమండ్రి తొమ్మిదవ మండలం బీజేపీ అధ్యక్షురాలిగా స్థానిక 46 వ డివిజన్ కు చెందిన



యెర్రా వెంకట నాగదేవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల లో ఉన్న బీజేపీ బూత్ అధ్యక్షులు , క్రియాశీలక సభ్యుల ఏకాభిప్రాయం తో మండల రిటర్నింగ్ అధికారి తనుబుద్ది భాస్కర్ సమక్షంలో ఒకటవ మండల అధ్యక్షురాలిగా తుమ్మగుంట రమణమ్మ ను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ ఎన్నిక కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు రేలంగి శ్రీదేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన తొమ్మిదవ మండలం అధ్యక్షురాలు యెర్రా వెంకట నాగ దేవి మాట్లాడుతూబీజేపీ రాజమండ్రి అసెంబ్లీ తొమ్మిదవ మండల అధ్యక్షురాలు గా ఏకగ్రీవంగా ఎన్నుకొన్న బీజేపీ నాయకులకు , కార్యకర్తల ధన్యవాదాలు తెలియజేస్తూ , మండలం అధ్యక్షురాలు పదవి ని పదవి గా కాకుండా బాధ్యత గా భావిస్తూ బీజేపీ అభ్యున్నతికి నిబద్ధతతో పనిచేస్తూ , మండలం లో ప్రజా సమస్యలపై దృష్టి సారించి , ప్రతి ఒక్కరిని బీజేపీ కి ఆకర్షితులను చేస్తూ , పార్టీ అభివృద్ధి కి పాటు పెడతానని , త్వరలోనే పూర్తి స్థాయిలో మండల కమిటీ నిర్మాణం జరుగుతుంది తెలియజేసారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు ఎన్డీఏ కూటమి తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 5వ తేదీన విజయవాడలో జరిగే హైందవ

**శంఖారావం భారీ బహిరంగ సభను విజయవంతం చెయ్యండి...విశ్వహిందూ ధర్మ పరిరక్షణ అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు**

**తూర్పుగోదావరి /గోకవరం జనవరి 02సూర్య న్యూస్:** ఈ నెల 5వ తేదీన విజయవాడలో జరిగే హైందవ శంఖారావం భారీ బహిరంగ సభను ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని, విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, కంబాల శ్రీనివాసరావు, ఆర్ఎస్ఎస్ రాష్ట్ర ఇంచార్జ్ ఓలేటి సత్యనారాయణ, రీజినల్ సెక్రటరీ సోము పిలుపునిచ్చారు. తంటికొండ రోడ్డులోని సీఎండీ కార్యాలయం వద్ద బుధవారం రాత్రి నిర్వహించిన విలేకర్ల సమావేశంలో కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఒక దివ్యమైన కార్యక్రమానికి శ్రీ కారం చుట్టడం జరిగిందని, లక్షలాది మంది విజయవాడకు తరలి వెళ్లడానికి సిద్ధమవుతున్నారన్నారు. దీనిలో భాగంగా ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమానికి తరలి వెళ్లాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. కోరుకొండ మండల నాయకులు ఏపీఆర్ చౌదరి, మా ఇరువురి




ఆధ్వర్యంలో గోకవరం మండల నాయకులు ఇనకోటి బాపన్న దొర, పర్యవేక్షణలో గోకవరం, కోరుకొండ మండలం నుంచి హైందవ శంఖారావం సభకు వెళ్లడానికి సన్నహాలు చేస్తున్నామన్నారు. మన ధర్మాన్ని, రక్షించుకోవడానికి తలపెట్టిన ఈ భారీ సభను ఆర్ఎస్ఎస్ సభ్యులు సూచనలు, సలహాల మేరకు జయప్రదం చేయాలన్నారు. అనంతరం ఆర్ఎస్ఎస్ రాష్ట్ర ఇంచార్జ్ ఓలేటి సత్యనారాయణ మాట్లాడుతూ ఈనెల 5వ తేదీన సుమారు నాలుగు నుంచి ఐదు లక్షల మందితో విజయవాడలో భారీ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం దేవాలయల స్వయం ప్రతిపత్తిని, రక్షించటం, ఆస్తులను కాపాడాలని, దేవాలయలు నుంచి భక్తులకు ఏదైతే సంస్కారం అందాల్సి ఉందో అసంస్కారం అందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ భారీ బహిరంగ సభకు దేశవ్యాప్తంగా అందరూ తమ బాధ్యతగా తరలివచ్చి విజయ వంతం చేయాలని కోరారు. అనంతరం హైందవ శంఖారావం పోస్టర్ ను ఆవిష్కరించారు.. ఈ కార్యక్రమంలో నాయకులు మట్టా మంగరాజు రామసేన సభ్యులు వరసాల ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.